RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి


2లో..

**ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు పరిశీలకులు**


8లో..

**ఘోర రోడ్డు ప్రమాదం.. నలుగురు బీటెక్ విద్యార్థులు మృతి**

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :105 | గురువారం 08 జనవరి 2026 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in


2లో..

## ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉచిత సలహాలు

అవేవీ పట్టించుకోకుండా భారత్ భద్రతపై దృష్టి

విదేశాంగమంత్రి జైశంకర్ వ్యాఖ్య


2లో..

## చైనా, రష్యాల, క్యూబాలతో దోస్తీ కట్ చేసుకో

వెనిజువెలా కొత్త అధ్యక్షురాలుకు ట్రంప్ హెచ్చరికలు

కోడై కూస్తున్న అంతర్జాతీయ మీడియా



# హామీల అమలులో.. సీఎం విఫలం

- అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికే
- కేసీఆర్‌పై దుష్ప్రచారం
- భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్
- కెసిఆర్ అప్పులు చేసింది నిజమే
- ఆ అప్పులు తెలంగాణ అభివృద్ధి కోసమే
- సిఎం రేవంత్ ఫ్రస్టేషన్‌లో ఉన్నాడు
- కొత్త పల్లవి అందుకున్న బిఆర్ఎస్ నేత కెటిఆర్


2లో..

ఢిల్లీలో కప్పం కట్టకపోతే తన పదవి ఉండదని.. ఊడిపోతుందని ముఖ్యమంత్రి రేవంత్‌కి తెలుసునన్నారు. తాను ఆంధ్రప్రదేశ్ వెళ్లి చదువుకుంటే తప్పు.. ఆయన మాత్రం ఆంధ్రాలోని భీమవరంకు చెందిన వ్యక్తిని అల్లుడిగా తెచ్చుకోవచ్చు నంటూ కేటీఆర్ వ్యంగ్యంగా పేర్కొన్నారు. తాను అమెరికాలో బాత్‌రూమ్‌లు కడుక్కుంటున్నానని అన్నారు.


2లో..

## సంక్రాంతి సందర్భంగా కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్

అన్ని చెరువుల వద్ద కైట్ ఫెస్టివల్

ప్రపంచ పర్యాటకంగా తెలంగాణ అభివృద్ధి

అధికారులతో కలసి సమీక్షించిన మంత్రి జూపల్లి



2లో..

## ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు ?

- అధికారులను సన్నద్ధం చేసిన కమిషనర్
- కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- ఓటర్ల జాబితాల సవరణ, అభ్యంతరాలపై షెడ్యూల్
- ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలని ఆదేశం



## కోళ్లు, మేకలవి ప్రాణాలు కావా

**న్యూఢిల్లీ:,మనసాక్షి:** వీధి కుక్కలవివాదంపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వీధి కుక్కల రక్షణపై పెద్ద మొత్తంలో పిటిషన్‌లు దాఖలు అవుతుండడంపై అసహనం వ్యక్తం చేసింది. "అందరూ కుక్కల గురించే ఆలోచిస్తుంటే..ఇతర జంతువుల జీవితాల సంగతేంటి? కోళ్లు, మేకల గురించి ఎందుకు మాట్లాడరు? వాటివి ప్రాణాలు కావా" అని ఈ కేసులో కుక్కల రక్షణపై వాదించిన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్‌ను ప్రశ్నించింది. కుక్కలు కరవబోతున్నాయా లేదా అనే విషయాన్ని అవి దగ్గరకు వచ్చేంతవరకు తెలుసుకోలేమని వ్యాఖ్యానించింది.

## డైలీ సీరియల్‌లా ఫోన్ ట్యాపింగ్ విచారణ

- అన్ని వేళ్లూ ఒకేవైపు చూపిస్తున్నా చర్యలేవీ
- అసెంబ్లీ నుంచి బిఆర్ఎస్ పారిపోయింది
- బిజెపి మాత్రమే సమర్థ విపక్షంగా పనిచేసింది
- మెదక్ ఎంపి రఘునందన్ రావు


2లో..

అసెంబ్లీని బాయ్‌కాట్ చేసి.. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పూర్తి వైఫల్యం చెందిందని విమర్శించారు. నీటి అంశాలపై చర్చకు పాలక పక్షం మీనమేషాలు లెక్కిస్తే.. బీఆర్ఎస్ పార్టీ భయపడి పారిపోయిందని పేర్కొన్నారు. తమ సంఖ్య తక్కువ ఉన్నా గట్టిగా పోరాడి.. పాలక పక్షాన్ని బీజేపీ నిలదీసిందని గుర్తు చేశారు.

## ట్రైబ్యునల్లో తేలాలి.. ప్రాజెక్టులు అప్పగించాలి

- అప్పటి వరకు టెలిమెట్రీల ఏర్పాటు కుదరదు
- రెండు రాష్ట్రాలకు స్పష్టం చేసిన కృష్ణా బోర్డు
- తెలంగాణ ఇచ్చిన నిధులు బోర్డు నిర్వహణకు జమ



**హైదరాబాద్:,మనసాక్షి:** కృష్ణా జలాల పంపిణీపై బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ (కేడబ్ల్యూడీటీ-2) విచారణ పూర్తయి నీటి కేటాయింపులు తేలి.. ప్రాజెక్టులను బోర్డుకు అప్పగించిన తర్వాత గానీ పరీవాహకంలో ప్రవాహాలను లెక్కించేందుకు టెలిమెట్రీ పరికరాల ఏర్పాటు కుదరదని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) స్పష్టం చేసింది. కీలకమైన ఈ రెండు అంశాలపై న్యాయ విచారణ కొనసాగుతున్నందున నిర్ణయం తీసుకోలేదని తెలిపింది. ఈ మేరకు తాజాగా తెలంగాణ, ఏపీలకు బోర్డు వేర్వేరుగా లేఖలు రాసింది. గతేడాది జనవరిలో జరిగిన బోర్డు 19వ సమావేశంలో టెలిమెట్రీల కోసం కమిటీని ఏర్పాటు చేయాలన్న నిర్ణయానికి వచ్చారు. బోర్డు నిర్వహణకు నిధులు కేటాయించడానికి కూడా ఏపీ, తెలంగాణ అంగీకరించాయి. టెలిమెట్రీల ఏర్పాటును ఏపీ వ్యతిరేకించగా.. ఏపీ వాటాను కూడా కలిపి ఇస్తామంటూ తెలంగాణ రూ.4.18 కోట్లను విడుదల చేసింది. జల వినియోగాలను పర్యవేక్షించడమే విధి

టెలిమెట్రీల ఏర్పాటుపై ఇటీవల బోర్డు కేంద్ర జలశక్తి శాఖను సంప్రదించింది. కేంద్రం సూచనలతో తాజాగా రాష్ట్రాలకు లేఖలు రాసింది. 'రెండు రాష్ట్రాల ఉమ్మడి ప్రాజెక్టులు శ్రీశైలం, నాగార్జునసాగర్‌ల కింద జల వినియోగాన్ని పర్యవేక్షించడమే బోర్డు విధి. ట్రైబ్యునల్ కేటాయింపులకు లోబడి ఈ జలాశయాల నుంచి నీటి విడుదల, వినియోగాన్ని బోర్డు నమోదు చేస్తుంది. 2021లో కేంద్రం విడుదల చేసిన గెజిట్ ప్రకారం రాష్ట్రాలు ప్రాజెక్టులను బోర్డుకు అప్పగించాల్సి ఉంటుంది. దీనిపై సుప్రీంకోర్టులో వ్యాజ్యం కొనసాగుతోంది. బ్రిజేష్ ట్రైబ్యునల్లో నీటి కేటాయింపులపై విచారణ జరుగుతోంది. టెలిమెట్రీల ఏర్పాటు ప్రతిపాదనలపై తెలంగాణ సానుకూలంగా ఉండగా.. ఏపీ వ్యతిరేకిస్తోంది. న్యాయ వివాదాలు, ఏపీ వ్యతిరేకత నేపథ్యంలో ఆ పరికరాల ఏర్పాటు సాధ్యపడదు' అని బోర్డు లేఖలో స్పష్టం చేసింది. టెలిమెట్రీల ఏర్పాటుకు తెలంగాణ గతేడాది కేటాయించిన రూ.4.18 కోట్లను బోర్డు నిర్వహణకు వినియోగిస్తామని బోర్డు స్పష్టంచేసింది. 2024-25, 2025-26 సంవత్సరాలకు సంబంధించి రెండు రాష్ట్రాలు రూ.23.31 కోట్ల చొప్పున చెల్లించాల్సి ఉంది. వెంటనే రాష్ట్రాలు బడ్జెట్‌ను విడుదల చేయాలని బోర్డు కోరింది.

**రెండో దశ టెలిమెట్రీలు ఏర్పాటు చేయాల్సింది ఇక్కడే..**

మొదటి దశలో రెండు రాష్ట్రాల్లో 18 చోట్ల టెలిమెట్రీ పరికరాలు ఏర్పాటు చేశారు. రెండో దశలో తొమ్మిది చోట్ల ఏర్పాటు చేయాల్సి ఉంది. శ్రీశైలం కుడి ప్రధాన కాలువపై(పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ), నాగార్జునసాగర్ కుడి కాలువ, ఎడమ కాలువ, పాలేరు జలాశయం ఎగువన ఎడమ కాలువపై 136 కి.మీ. వద్ద, ఎడమ కాలువ 101.36 కి.మీ. వద్ద (ఏపీ సరిహద్దు), పోలవరం కాలువ, ప్రకాశం బ్యారేజీ పశ్చిమ, తూర్పు ప్రధాన కాలువలు, కడప-కర్నూల్ కాలువ(కేసీ కెనాల్)పై..

**సమావేశం పెట్టుకుందాం.. ఎజెండా పంపండి**

కేఆర్ఎంబీ సర్వసభ్య సమావేశం నిర్వహించుకుందామని ఏపీ, తెలంగాణ ఎజెండా జాబితాను పంపాలంటూ రెండు రాష్ట్రాలకు కృష్ణా బోర్డు తాజాగా గుర్తు చేసినట్లు తెలిసింది. ఎజెండాను గతేడాది డిసెంబరు ఆఖరు నాటికి అందజేయాలంటూ గతంలోనే లేఖలు రాసినా రెండు రాష్ట్రాలు అందజేయలేదు. దీంతో తాజాగా మరోమారు లేఖలు రాసింది.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంటూ దుష్ప్రచారం



విశాఖపట్నం: విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. ఈ స్టీల్ ప్లాంట్ భూములు విషయంలో ఎవరైనా స్టేట్‌మెంట్ ఇచ్చారా? అని విలేకర్లను ఆయన సూటిగా ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్ భూములను వాటి అవసరాలకు తప్ప,
మరే ఇతర అవసరాలకు వినియోగించ లేదని.. వినియోగించబోమని ఆయన స్పష్టం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల బాటలో నడవాలని.. అందుకు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా లోకేశ్ పిలుపు నిచ్చారు. బుధవారం విశాఖపట్నంలో మంత్రి విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు అడిగిన ప్రశ్నలకు ఆయన జవాబిచ్చారు. భోగాపురం విమానాశ్రయం క్రెడిట్ కోసం ఎవరూ పోరాటాలు చేయడం లేదని లోకేశ్ పేర్కొన్నారు. ఎర్ర బస్సు రాని ప్రాంతానికి ఎయిర్ పోర్టు ఎందుకని గతంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో జీఎంఆర్‌కు ఇచ్చిన భూములను వెనక్కి తీసుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్లీ ఆ భూములను జీఎంఆర్‌కు కేటాయించామని వివరించారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ క్రెడిట్ కావాలంటే తీసుకోవచ్చంటూ వైసీపీ వాళ్లకు లోకేశ్ సూచించారు. చిత్తూరు జిల్లా నుంచి అమర్ రాజా బ్యాటరీస్ వెళ్లగొట్టిడం, పీపీలు రద్దు, పలు కంపెనీలను రాష్ట్రం నుంచి పంపేయడం, ఆఫీస్ అద్దాలు పగలగొట్టడం వంటి సంఘటనల క్రెడిట్ అంతా వైసీపీకే దక్కుతుందని లోకేశ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఒకటి రెండు నెలల్లో విశాఖపట్నం వేదికగా గూగుల్ డేటా సెంటర్ పనులు ప్రారంభమవుతాయని లోకేశ్ చెప్పారు. భోగాపురం ఎయిర్ పోర్టు కనెక్టింగ్ రోడ్లపై దృష్టి సారించామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క 108 వాహనం ఆగలేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో చాలా 108 వాహనాలు ఆగిపోయాయని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ఉద్యోగాలు కల్పించడానికే తక్కువ ధరలకు భూములు కేటాయిస్తున్నామని.. అది కూడా సామర్థ్యం ఉన్న కంపెనీలకే ఇస్తున్నామని లోకేశ్ వివరించారు. గత ఐదేళ్లలో వైసీపీ చేయలేని పని తాము ఇప్పుడు చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెట్టుబడులు తీసుకు వస్తున్నామని తెలిపారు. రాజకీయ లబ్ది పొందటానికి కొంత మంది జల వివాదం చేస్తున్నారంటూ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2020లో అధికారంలో ఎవరున్నారని జలవివాదంపై ప్రశ్న అడిగిన విలేకర్లను లోకేశ్ నిలదీశారు.

## పరువు నష్టం కేసులో విశాఖ కోర్టుకు లోకేశ్

### అనంతరం పార్టీ కార్యాలయంలో అర్జీల స్వీకరణ

విశాఖపట్నం: సాక్షి దినపత్రిక మీద ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దాఖలు చేసిన పరువు నష్టం దావా కేసులో బుధవారం క్రాస్ ఎగ్జామినేషన్ జరిగింది. విశాఖపట్నం 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో ఈ విచారణ సాగింది. కేసు విచారణ నిమిత్తం నిన్న విశాఖపట్నం వెళ్లిన మంత్రి నారా లోకేష్ ఇవాళ జిల్లా కోర్టుకు హాజరై, సాక్షి తరఫు న్యాయవాదులు నిర్వహించిన క్రాస్ ఎగ్జామినేషన్‌కు సమాధానమిచ్చారు. ఈ కేసుకు సంబంధించి ఇది మూడోసారి జరిగిన క్రాస్ ఎగ్జామినేషన్ కావడం విశేషం. విచారణ అనంతరం, 12వ అదనపు జిల్లా న్యాయమూర్తి కేసును ఈ నెల 21వ తేదీకి వాయిదా వేశారు. ఇలా ఉండగా, 2019లో 'సాక్షి' దిన పత్రికలో ప్రచురితమైన కథనంపై లోకేష్ కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. సదరు కథనం తప్పులు, కుట్రతో కూడుకున్నదని, ఇది.. తన పరువుకు నష్టం కలిగించే విధంగా ఉందని లోకేష్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇందుకు లోకేష్ రూ.75 కోట్ల పరిహారం డిమాండ్ చేస్తూ కోర్టుకెక్కారు. ఈ కేసు ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. పత్రిక యాజమాన్యం మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి సంబంధించినది కావడంతో మరింత ఆసక్తికరంగా మారింది. తదుపరి విచారణలో కేసు కీలక దశకు చేరుకోనుంది. కోర్టు పని మీద తాను విశాఖకు చేరుకున్న విషయాన్ని మంత్రి నారా లోకేష్ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అనంతరం విశాఖ పార్టీ కార్యాలయానికి చేరుకుని ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు..

## సంక్రాంతి సందర్భంగా కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్



హైదరాబాద్: ఈ సంక్రాంతి పండుగను సంప్రదాయం, సంస్కృతి పరిరక్షణకు అనుగుణంగా ఘనంగా జరుపుతున్నామని తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. రాష్ట్ర టూరిజాన్ని ప్రమోట్ చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జనవరి 13 నుంచి 17 వరకు 'కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్' పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఫెస్టివల్‌లో 19 దేశాల నుంచి 40 మంది అంతర్జాతీయ కైట్ ప్లయర్స్, అదేవిధంగా మన దేశంలోని 15 రాష్ట్రాల కైట్ ప్లయర్స్ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ ఉత్సవంలో వివిధ రాష్ట్రాలకు చెందిన స్వీట్ స్టాల్‌లు కూడా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. జనవరి 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ షో కోసం ఏవియేషన్ అనుమతి ఇప్పటికే తీసుకున్నామన్నారు. ఈ బెలూన్ షో బుకింగ్ కోసం ఆన్‌లైన్ సౌకర్యం కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. గచ్చిబౌలి స్టేడియంలో పగలు గోల్ఫ్ కోర్స్, పరేడ్ గ్రౌండ్‌లో నైట్ డ్రోన్ షోలు కూడా ఉంటాయన్నారు. చెరువుల పరిరక్షణ లక్ష్యంగా నగరంలోని అన్ని చెరువుల వద్ద కైట్ ఫెస్టివల్ కార్యక్రమం జరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. పర్యాటకం అంటే కేవలం వినోదం కాదు, ఇది రాష్ట్ర ఆర్థిక రంగానికి చుక్కాని. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా వాణిజ్య కార్యకలాపాలకు ఊతమిస్తూ రెవెన్యూను, విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తుంది. పర్యాటకం ప్రత్యక్షంగా, పరోక్షంగా వివిధ రంగాలను ప్రభావితం చేస్తుంది. స్థానికులకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు అవకాశమిస్తుంది. ప్రపంచాన్ని కొత్తగా చూడటం ఎలాగో నేర్పుతుంది. హోటళ్లు, రవాణా, రిటైల్ షాపులు దీనివల్ల భారీగా లబ్ది పొందుతాయి. అంతేకాదు.'క్రాస్ కల్చరల్ ఇంటరాక్షన్'- అంటే వివిధ సంస్కృతులు, సంప్రదాయాలు, నేపథ్యాలు ఉన్నవారి మధ్య బంధం బలపడేలా చేస్తుందని మంత్రి అభిప్రాయపడ్డారు. పర్యాటకుల కోసం ఏర్పాటు చేసే రహదారులు, ఎయిర్‌పోర్టులు, తాగునీరు, పారిశుద్ధ్య సేవల అభివృద్ధి స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది. నూతన పర్యాటక విధానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్త సమతుల్య అభివృద్ధి కోసం 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను గుర్తించాం అని జూపల్లి అన్నారు. టూరిజం కాంక్లేవ్, గ్లోబల్ సమ్మిట్ ద్వారా 22,324 కోట్ల పెట్టుబడి ఒప్పందాలు జరిగాయి. దీని ద్వారా సుమారు 90,000 ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం అన్నారు. బతుకమ్మ ఉత్సవాల్లో 19.44 మీటర్ల అతిపెద్ద బతుకమ్మ, 1,354 మంది మహిళలతో నృత్యం ద్వారా రెండు గిన్నిస్ రికార్డులు సాధించి తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశామన్నారు. మిస్ వరల్డ్ వేడుకలు, గ్లోబల్ సమ్మిట్‌ల నిర్వహణతో తెలంగాణ పెట్టుబడులకే కాదు, వ్యాపారానికి, పర్యటనకు అత్యంత 'సురక్షితమైన రాష్ట్రం' అని నిరూపించాం అన్నారు. మన పండుగలు ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ఈ సంక్రాంతికి 'అతిథి దేవోభవ' అనే ఆత్మీయ సంస్కారంతో ఆతిథ్య రంగం సిద్ధంగా ఉందన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే ఈ ఉత్సవంలో ఇండోనేషియా, ఆస్ట్రేలియా, కెనడా, శ్రీలంక, కంబోడియా, థాయిలాండ్, కొరియా, జపాన్, పోర్చుగల్, వియత్నాం, మలేషియా, ఇటలీ, స్విట్జర్లాండ్, అల్జీరియా, సింగపూర్, రష్యా, ఉక్రెయిన్ / ఫ్రాన్స్ వంటి 19 దేశాలకు చెందిన 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లయర్స్, అలాగే భారతదేశంలోని 15 రాష్ట్రాల నుండి 55 మంది జాతీయ కైట్ ఫ్లయర్స్ పాల్గొంటారు.

రాత్రి వేళ ఆకాశంలో వెలుగులు విరజిమ్మే 'నైట్ ఫ్లయింగ్'కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణ కానుందని అన్నారు.

తెలంగాణ స్థానిక సంస్కృతిని ప్రోత్సహించేలా రాష్ట్ర సాంప్రదాయ కళా రూపాలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. వేదిక వద్ద సుమారు 100 చేనేత, హస్తకళల స్టాల్స్, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల రుచులతో కూడిన 60 ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కల్చర్ లాంగ్వేజ్ ఇండియన్ కనెక్షన్స్ సహకారంతో జరిగే ఈ ఉత్సవంలో ఇతర రాష్ట్రాలు, దేశాల నుండి వచ్చి హైదరాబాద్ లో స్థిరపడిన వారు తమ ఇళ్లలో తయారు చేసిన 1,200 కంటే ఎక్కువ రకాల మిఠాయిలనుప్రదర్శిస్తారని అన్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జనవరి 16 నుండి 18 వరకు నిర్వహించ బడుతుందన్నారు. ఐరోపా దేశాలకు నుంచి వచ్చే ప్రతినిధులతో అంతర్జాతీయ స్థాయి 15 బెలూన్లతో ప్రదర్శన. ఉదయం పూట హైదరాబాద్ శివార్లలో, సాయంత్రం వేళ పరేడ్ గ్రౌండ్స్‌లో 'నైట్ గ్లో బెలూన్స్' ప్రదర్శన ఉంటుందన్నారు. జనవరి 16 / 17 తేదీల్లో గచ్చిబౌలి స్టేడియంలోఅత్యాధునిక డ్రోన్లు, మల్టీ-కలర్ ఎఇడి లైట్లు, గగనతల విన్యాసాలతో ఈ షో సాగనుంది. ఇది భారతీయ సాంస్కృతిక వారసత్వం నుండి ఆధునిక ఆవిష్కరణల వరకు సాగిన ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుంది. హైదరాబాద్ - సోమశిల - శ్రీశైలం సర్క్యూట్‌లో పూర్తిస్థాయి హెలీ టూరిజం సేవలు అందుబాటులోకి వస్తాయి. నాగార్జున సాగర్, సోమశిల, బస్వాపూర్ ప్రాంతాలను ప్రపంచ స్థాయి వెడ్డింగ్ డెస్టినేషన్లుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. హైదరాబాద్‌ను గ్లోబల్ మెడికల్ టూరిజం హబ్‌గా మార్చడానికి ప్రత్యేక సొసైటీ స్థాపన చేస్తున్నామని అన్నారు. పర్యాటకుల భద్రత కోసం 'టూరిస్ట్ పోలీస్' అందుబాటులోకి వస్తుందన్నారు. పర్యాటకం అంటే కేవలం సందర్శన కాదు, అది ఒక అనుభూతి. అది మనల్ని మూసధోరణుల నుంచి బయటపడేలా చేసి, మానసిక వికాసానికి, ఉత్సాహానికి దోహదపడుతుంది. వారసత్వ కట్టడాల పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ మా ప్రభుత్వ బాధ్యత. మన పర్యాటకానికి యువత, టెక్కీలు, మీడియా, సెలబ్రిటీలు మరియు ఇన్‌ఫ్లుయెన్సర్లు రాయబారులుగా మారి... 'తెలంగాణ జరూర్ ఆనా' అంటే తెలంగాణకు తప్పక రండి అనే ఆత్మీయ పిలుపును ప్రపంచానికి చాటాలని కోరుతున్నట్లు వెల్లడించారు. పర్యాటకంపై అధికారులతో మంత్రి సమీక్షించి వివరాలు వెల్లడించారు.

# హామీల అమలులో.. సీఎం విఫలం



ఖమ్మం: తెలంగాణకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అద్భుతమైన ప్రాజెక్టులు తీసుకొచ్చారని కెటిఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ అప్పు చేసిన మాట వాస్తవమేనని కేటీఆర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అయితే చేసిన అప్పు తెలంగాణ రాష్ట్రాభివృద్ధి కోసం వినియోగించారని వివరించారు. ఇందులో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదన్నారు. ఇకపోతే సీఎం రేవంత్ రెడ్డి తీవ్రమైన ఫ్రస్టేషన్‌లో ఉన్నారని కెటిఆర్ అన్నారు. ఆయనలో అంత ఫ్రస్టేషన్ ఎందుకో తనకు అర్థం కావడం లేదని తెలిపారు. సెక్యూరిటీ వాళ్ళతో పాటు పోలీసుల్ని సైతం ఆయన కొడుతున్నారని ఆరోపించారు. 'రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్‌లో ఉన్నాడని.. అరుస్తున్నాడు.. కొడుతున్నాడు.. రేపు ఎవరినైనా కరుస్తాడేమో జాగ్రత్త' అంటూ సీఎం భార్య గీతకు ఈ సందర్భంగా కేటీఆర్ హితవు పలికారు. అధికార కాంగ్రెస్ పార్టీలోని అగ్రనేతలకు, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీలోని కీలక నేతల మధ్య మాటలు తూటాలు పేలుతున్న క్రమంలో కెటిఆర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ రెండు పార్టీల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలతో మాటల వేడి బాగా పెరిగింది. తాజాగా బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బుధవారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రైతుబంధు ఏమైందని ప్రశ్నిస్తే.. లాగులో తొండలు వదులుతాం అంటున్నారని మండిపడ్డారు. ఎప్పటికప్పుడు న్యూఢిల్లీ పోయి కప్పం కట్టి వస్తున్నారని విమర్శించారు. ఢిల్లీలో కప్పం కట్టకపోతే తన పదవి ఉండదని.. ఊడిపోతుందని ముఖ్యమంత్రి రేవంత్‌కి తెలుసునన్నారు. తాను ఆంధ్రప్రదేశ్ వెళ్లి చదువుకుంటే తప్పు.. ఆయన మాత్రం ఆంధ్రాలోని భీమవరంకు చెందిన వ్యక్తిని అల్లుడిగా తెచ్చుకోవచ్చు నంటూ కేటీఆర్ వ్యంగ్యంగా పేర్కొన్నారు. తాను అమెరికాలో బాత్‌రూమ్‌లు కడుక్కుంటున్నానని అన్నారు. మరి అమెరికాలో మీ సోదరుడు జగదీష్ రెడ్డి కూడా ఉన్నాడని.. ఆయన తన ఇంట్లో ఆయనే కడుక్కోవట్లేదా? అంటూ సీఎం రేవంత్‌ను ఈ సందర్భంగా కేటీఆర్ చురకలంటించారు. అమెరికాలో ఎవరింట్లో పనులు వాళ్ళే చేసుకుంటారని.. ఈ విషయం తెలయకుంటే తెలుసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఈ సందర్భంగా సూచించారు. ప్రజలు.. మిమ్మల్ని గెలిపించింది ఈ పనికిమాలిన డైలాగుల కోసం కాదని.. పనిచేసి

చూపించాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఆయన స్పష్టం చేశారు. యూరియా బస్తాల కోసం ప్రతి రోజు షాపుల ముందు రైతులు క్యూ కడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. షాపుల్లో యూరియా లేనప్పుడు అందుకోసం రూపొందించిన యాప్‌లు ఏమి చేస్తాయంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. యూరియా అంశంలో యాప్‌ల సమస్య రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం కొత్త డ్రామాకు తెరలేపిందని విమర్శించారు. ఇప్పుడు కొత్తగా మళ్ళీ కార్డులు తీసుకు వస్తామని ప్రభుత్వం చెబుతుందన్నారు.

# ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు ?




హైదరాబాద్: తెలంగాణలో ఇటీవలే గ్రామ పంచాయతీ ఎన్నికలు సమమర్థంగా నిర్వహించిన రాష్ట్ర ఎన్నికల సంఘం.. తాజాగా మున్సిపల్ ఎన్నికలపై దృష్టి సారించింది. ఈ ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) కసరత్తు చేస్తోంది. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) పూర్తి స్థాయిలో సన్నద్ధమవుతోంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్, కార్పొరేషన్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలు, టైమ్‌లైన్స్‌పై కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. అందుకోసం బుధవారం జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఉన్నతాధిరులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. -రాష్ట్ర వ్యాప్తంగా గతేడాది డిసెంబర్‌లో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల సంఘం విజయవంతంగా నిర్వహించింది. తాజాగా.. మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేపట్టింది. అందుకోసం జిల్లా, మున్సిపల్ ఉన్నతాధికారులతో ఎస్ఈసీ కీలక సమావేశం నిర్వహించింది. ఈ మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరిలో జరుగుతాయని ఒక చర్చ సైతం సాగుతోంది. ఈ క్రమంలో తాజా ఆదేశాల మేరకు జనవరి 12లోగా ఓటర్ల తుది జాబితా ప్రచురించాలని ఈ సందర్భంగా ఆయా అధికారులను ఎస్ఈసీ ఆదేశించింది. అలాగే జనవరి 13న టీ పోల్ యాప్‌లో పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేసింది. ఇక.. జనవరి 16న పోలింగ్ స్టేషన్ల వారీగా.. ఫొటోలతో కూడిన తుది ఓటర్ల జాబితా ప్రచురించాలని సూచించింది. బ్యాలెట్ బాక్సులు, అవసరమైన సామగ్రి సిద్ధం చేయాలని జిల్లా ఉన్నతాధికారులకు ఎస్ఈసీ ఆదేశించింది. ఇక 2019 నాటి ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా తీసుకోవాలని స్పష్టం చేసింది. పోలింగ్ స్టేషన్లలో బీఎల్‌వోల ద్వారా ఓటర్ల వివరాలను పరిశీలన చేయాలని సూచించింది. ఆన్‌లైన్‌లో కూడా ఓటరు నమోదు, మార్పులకు అవకాశమిచ్చిందని వివరించింది. ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నియమావళిని కఠినంగా అమలు చేయాలని జారీచేసిన ఆదేశాల్లో ఎస్ఈసీ స్పష్టం చేసింది. జనవరి 12 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ, 13 వరకు అభ్యంతరాల పరిశీలన ప్రారంభం, 16న ఓటరు జాబితా విడుదల చేయాలని ఆదేశం ఇచ్చారు. సమావేశంలో భాగంగా కలెక్టర్లకు ముఖ్యంగా ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల వివరాల ప్రచురణపై డెడ్‌లైన్లు నిర్దేశించారు. జనవరి 12వ తేదీ నాటికి తుది ఓటర్ల జాబితాను తప్పనిసరిగా ప్రచురించాలని ఈసీ ఆదేశించింది. 13వ తేదీ నాటికి పోలింగ్ స్టేషన్ల వివరాలతో కూడిన ముసాయిదా జాబితాను విడుదల చేసి, వెంటనే టీ పోల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఇక, జనవరి 16వ తేదీ లోపు పోలింగ్ స్టేషన్ల పూర్తి వివరాలతో పాటు ఫోటోలతో కూడిన తుది జాబితా, తుది ఓటర్ల జాబితాను వార్డు పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ చర్య ద్వారా ఓటర్లకు తమ పోలింగ్ కేంద్రం, వివరాలు సులభంగా అందుబాటులోకి వస్తాయని ఈసీ పేర్కొంది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులపై కూడా ఈసీ కలెక్టర్లకు దిశానిర్దేశర చేసింది. పోలింగ్‌కు అవసరమైన బ్యాలెట్ బాక్స్‌లు, ఎన్నికల సిబ్బంది నియామకం, రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్/సర్వైలెన్స్ స్క్వాడ్లును నియమించి, ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించాలని కమిషన్ సూచించింది. మరోవైపు, ఎన్నికల ఏర్పాట్లు పారదర్శకంగా, సమయపాలనతో జరిగితేనే ప్రజాస్వామ్య ప్రక్రియ బలోపేతమవుతుందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్పష్టం చేశారు. కలెక్టర్లు ఈ డెడ్‌లైన్లను కచ్చితంగా పాటిస్తూ, అన్ని విభాగాలను సమన్వయం చేసుకుని ఎన్నికలకు సిద్ధం కావాలని ఆదేశించారు. అయితే, మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఈసీ తీసుకున్న ఈ నిర్ణయాలు ఎన్నికల వేళ కీలకంగా మారనున్నాయి. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా ఎన్నికలు జరగాలనే లక్ష్యంతోనే ఈ ఆదేశాలు జారీ చేసినట్లు కమిషన్ వర్గాలు వెల్లడించాయి.

## ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉచిత సలహాలు

న్యూఢిల్లీ: పాకిస్థాన్ ఉగ్ర దాడులకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో పశ్చిమ దేశాలు కపటత్వం ప్రదర్శించడంపై విదేశాంగ మంత్రి జై శంకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమకు వేల మైళ్ల దూరంలో ఉన్న ఆ దేశాలు ఉద్రిక్తతల సమయంలో ఆందోళన చెందినట్లు చెప్పాయని.. కానీ అవేవీ తమ సొంత ప్రాంతంలో జరుగుతున్న వాటిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. లక్సెంబర్గ్‌లోని భారత కమ్యూనిటీ సభ్యులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సాయం చేయాలనుకునే వారితో కలిసి పని చేసేందుకు భారత్ సిద్ధంగా ఉంటుందని జైశంకర్ పేర్కొన్నారు. అదే.. పాకిస్థాన్‌లా ప్రవర్తిస్తే మాత్రం వాటికి అలాగే సమాధానం చెబుతామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలు దేనిని ఏమేరకు ప్రభావితం చేస్తాయో చెప్పడం కష్టమన్నారు. ఆలోచన లేకుండా ఎక్కడో దూరంగా కూర్చొన్నవారు.. ఉచిత సలహాలు ఇస్తున్నారని, అవి కొన్నిసార్లు స్వార్థంగా, నిర్లక్ష్యంగా ఉంటున్నాయన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు తమ స్వార్థం కోసం మాత్రమే పని చేస్తున్నాయన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎలా వ్యవహరించాలనే దానిపై పలు దేశాలు భారత్‌కు సలహాలు ఇచ్చాయన్నారు. కానీ అవేవీ పట్టించుకోకుండా దేశ భద్రత కోసం భారత్ ముందుకుసాగిందన్నారు.

## చైనా, రష్యాల, క్యూబాలతో దోస్తీ కట్ చేసుకో

వాషఙంగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన రెండో దఫా పాలనలో విదేశాంగ విధానం ద్వారా తన ఆకాంక్షలను తీర్చుకునే పనిలో పడ్డారు. రాత్రికి రాత్రి వెనెజువెలాపై కమాండో దాడి జరిపి ఆ దేశ అధ్యక్షుడిని, ఆయన భార్యను బందీలుగా అమెరికాకు తరలించి ట్రంప్ తన పంతం నెరవేర్చుకున్నారు. అంతటితో ఆగని ట్రంప్.. దక్షిణ అమెరికా దేశాన్ని మొత్తం తానే నియంత్రిస్తున్నట్లు ప్రకటించుకుంటున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ ప్రభుత్వానికి ట్రంప్ కీలక హెచ్చరికలు చేసినట్లు తెలుస్తోంది. వెనెజువెలా కొత్త నాయకత్వం చైనా, రష్యా, ఇరాన్, క్యూబాలతో ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలని హెచ్చరించినట్లు సమాచారం. అంతేకాదు, చమురు ఉత్పత్తిలో అమెరికాతో మాత్రమే భాగస్వామ్యం చేయాలని, ముఖ్యంగా హెవీ క్రూడ్ ఆయిల్ విక్రయాల్లో అమెరికాకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందిగా ఒత్తిడి చేస్తున్నట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. వెనెజువెలా చమురు ఉత్పత్తిని పెంచుకోవాలంటే తాను పెట్టిన ఈ షరతులు పాటించాలని ట్రంప్ టీమ్ స్పష్టం చేసినట్లు ఏబీసీ న్యూస్ నివేదిక వెల్లడించింది. 'మొదట ఆ దేశం (వెనెజువెలా) చైనా, రష్యా, ఇరాన్, క్యూబాతో ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలి. రెండోది.. వెనెజువెలా చమురు ఉత్పత్తిలో అమెరికాతో ప్రత్యేక భాగస్వామిగా ఉండేందుకు, భారీ ముడి చమురు విక్రయాల్లో అమెరికాకు అనుకూలంగా ఉండేందుకు అంగీకరించాలి' అని ట్రంప్ టీమ్ షరతులు పెట్టినట్లు సదరు నివేదిక పేర్కొంది.

## డైలీ సీరియల్‌లా ఫోన్ ట్యాపింగ్ విచారణ

మెదక్:ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ డైలీ సీరియల్‌లా సాగుతోందని బీజేపీ సీనియర్ నేత, మెదక్ ఎంపీ ఎం.రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం మెదక్‌లో రఘునందన్ రావు మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ కేసు డైలీ సీరియల్‌లా సాగుతోందని వ్యంగ్యంగా అన్నారు. కొండను తవ్వి ఎలుకను ఈ సిట్ పడుతుందో లేదో అంటూ సందేహం వ్యక్తం చేశారు. డేటాను సర్వీస్ ప్రొవైడర్ల వద్ద తీసుకోవచ్చునని అభిప్రాయపడ్డారు. నేడు కొండల్ రెడ్డి, రేపు ఆయన డ్రైవర్ ఇలా ఎన్నాళ్లు అంటూ? సిట్ వ్యవహారశైలిపై ఆయన కొంత అసహనం వ్యక్తం చేశారు. కర్త, కర్మ అన్ని ఒకరివైపే వేలు చూపిస్తున్నాయని.. కానీ ఆయనను పిలిచేందుకు భయపడుతున్నారంటూ రఘునందన్ పరోక్షంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ తతంగమంతా ఎన్నికల కోసం పిలుస్తున్నట్లుగా ఉందన్నారు. ÷ూఎ÷ు కాస్తా అఎ÷ు(కాంగ్రెస్ ఇన్వెస్టిగేషన్ టీమ్)లా మారిందంటూ ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఫస్ట్ బాధితుడిని తానేనని గుర్తు చేశారు. మొక్కుబడిగా ఐదు రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించిం దంటూ రాష్ట్ర ప్రభుత్వంపై రఘునందన్ రావు మండిపడ్డారు. అసెంబ్లీని బాయ్‌కాట్ చేసి.. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పూర్తి వైఫల్యం చెందిందని విమర్శించారు. నీటి అంశాలపై చర్చకు పాలక పక్షం
మీనమేషాలు లెక్కిస్తే.. బీఆర్ఎస్ పార్టీ భయపడి పారిపోయిందని పేర్కొన్నారు. తమ సంఖ్య తక్కువ ఉన్నా గట్టిగా పోరాడి.. పాలక పక్షాన్ని బీజేపీ నిలదీసిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా బీజేపి శాసనసభా పక్ష నేత మహేశ్వర రెడ్డిని అభినందిస్తున్నానని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తుంటే.. 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా సభలో లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పాలమూరు జిల్లా మీద, కృష్ణా జలాల మీద కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఇదంటూ అధికార పార్టీ సభ్యులపై నిప్పులు చెరిగారు. కొంతమంది తమ పార్టీ నుంచి వలసపోతే కాంగ్రెస్ అధికారంలోకివచ్చిందన్నారు. ఆలోచించుకోవాలంటూ వలస నేతలకు ఈ సందర్భంగా ఆయన కీలక సూచన చేశారు. యెన్నెం శ్రీనివాస రెడ్డి కూడా తమ పార్టీ నుంచి వెళ్లిన వారేనని గుర్తు చేశారు. ఆలోచించుకోవాలంటూ ఆయనకు హితవు పలికారు. అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్‌లపై పోరాడేది.. ప్రజల పక్షాన ఉండేది బీజేపీ మాత్రమేనని ఎంపీ స్పష్టం చేశారు. తమ పార్టీలో కొత్త పాత అనేది ఏమిలేదని కుండబద్ధలు కొట్టారాయన. కల్వకుంట్ల కవిత పార్టీ స్థాపిస్తే.. దేశంలో 6202వ పార్టీ అవుతుందన్నారు. ఎవరు కొత్త పార్టీ పెట్టిన తాము స్వాగతిస్తామని స్పష్టం చేశారు. ఒక నటుడు సినిమాకు టికెట్ల ధర పెంచి మరో నటుడికి పెంచకపోతే అది పక్షపాతం అవుతుందన్నారు. అందరికీ ఒకటే రూల్ ఉండాలి.. అన్ని సినిమాలకు ఒకటే రూల్ ఉండాలని రఘునందన్ తెలిపారు.

## ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు పరిశీలకులు

న్యూఢిల్లీ:త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాలకు సీనియర్ పరిశీలకులను ఏఐసీసీ బుధవారంనాడు నియమించింది. అస్సాం, కేరళ, తమిళనాడు-పుదుచ్చేరి, పశ్చిమబెంగాల్‌కు ఈ పరిశీలకులను నియమించింది. ఈ నియమకాలు తక్షణం అమల్లోకి వచ్చినట్టు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు ఏఐసీసీ పరిశీలకుడిగా తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నియమితులయ్యారు. నాలుగు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల పర్యవేక్షణకు ఏఐసీసీ సీనియర్ పరిశీలకులను నియమించింది. అస్సాం, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అస్సాం ఎన్నికల పరిశీలకులుగా భూపేష్ భగేల్, డీకే శివకుమార్, బంధు టిర్కి, కేరళకు సచిన్ పైలెట్, కేజె జార్జ్, ఇమ్రాన్, కన్హయ్య కుమార్, తమిళనాడు, పుదుచ్చేరికి పరిశీలకులుగా ముఖుల్ వాస్కీ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఖాజి మహ్మద్ నిజాముద్దీన్.. పశ్చిమ బెంగాల్‌కు సుదీప్ రాయ్ భర్మన్, షకీల్ అహ్మద్ ఖాన్, ప్రకాష్ జోషిని నియమించినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శ కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. అస్సాం రాష్ట్రానికి మాజీ సీఎం భూపేష్ బఘేల్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, బంధు తిర్కీ ఏఐసీసీ సీనియర్ పరిశీలకులుగా నియమితులయ్యారు. కేరళ పరిశీలకులుగా రాజస్థాన్ మాజీ డిప్యూటీ సీఎం సచిన్ పైలట్, కేజే జార్జ్, ఇమ్రాన్ ప్రతాప్‌గఢి, కన్హయ్య కుమార్ నియమితులయ్యారు. తమిళనాడు, పుదుచ్చేరి పరిశీలకులుగా ముకుల్ వాస్నిక్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఖాజీ మె?హమ్మద్ నిజాముద్దీన్ పరిశీలకులుగా ఉంటారు. పశ్చిమబెంగాల్‌కు సుదీప్ రాయ్ బర్మన్, షకీల్ అహ్మద్ ఖాన్ పరిశీలకులుగా నియమితులయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో క్షేత్ర స్థాయిలో పార్టీ వ్యూహాలను అమలు చేయడం, అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల ప్రచారానికి సమన్వయం చేయడంలో సీనియర్ పర్యవేక్షకులు కీలక పాత్ర పోషించనున్నారు.

# ఐ ఎం ఏ స్పోర్ట్స్ కల్చరల్ చైర్మన్ గా డాక్టర్ పుల్లారావు

## హర్షం వ్యక్తం చేసిన నీలగిరి ఐఎంఏ

**నల్లగొండ, జనవరి 7, మన సాక్షి:**



తెలంగాణ రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్ స్పోర్ట్స్, కల్చరల్ చైర్మన్ గా నల్లగొండ పట్టణానికి చెందిన డాక్టర్ పుల్లారావును బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ డాక్టర్ పోరండ్ల కిషన్ సారధ్యంలో తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ బిల్డింగ్ కోటిలో జరిగిన వివిధ కమిటీల ఏర్పాట్లలో భాగంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నీలగిరి బ్రాంచ్ కి చెందిన ఐఎంఏ మాజీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఏ సి హెచ్ పుల్లారావు ని తెలంగాణ రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్ స్పోర్ట్స్, కల్చరల్ చైర్మన్ గా నియమించారు. డాక్టర్ పుల్లారావు తెలంగాణ రాష్ట్రంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉన్నటువంటి ప్రైవేట్, గవర్నమెంట్ డాక్టర్లను ఎప్పటికప్పుడు ఉత్సాహపరుస్తూ అందరితో కలిసి మెలిసి పనిచేస్తూ ఇటు ఆటలలో పాటలలో చక్కగా రాణిస్తున్న వేళ మరొక్కసారి నమ్మకం ఉంచి తెలంగాణ రాష్ట్ర నాయకులు ఆయనను రెండవసారి ఈ పదవికి నామినేట్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ డాక్టర్లు అనేక రకమైన వత్తిడిలో మనుషుల యొక్క ఆరోగ్యాన్ని కాపాడటానికి అహర్నిశలు కృషి చేస్తూ కొన్ని కొన్ని సార్లు తమ పిల్లలకు కుటుంబాలకు దూరంగా ఉండి హాస్పటల్లోనే నిద్రిస్తూ తమకు తెలిసిన సాంకేతిక పరిజ్ఞానంతో రోగులను కాపాడటానికి తమ వంతు కృషిగా సేవలందిస్తున్న వేళ వారిలో ఒక మానసిక ఉల్లాసం, ఐకమత్యం, క్రీడా స్ఫూర్తి, ఫిజికల్ గా మెంటల్ గా కొంచెం విశ్రాంతినివ్వటానికి క్రీడలు కల్చరల్ ఈవెంట్స్ తోడ్పాటును అందిస్తాయని పేర్కొన్నారు. తన వంతు కృషిగా అటు క్రీడలను కల్చరల్ ఈవెంట్స్ ను నిర్వహిస్తూ డాక్టర్ల యొక్క మానసిక ఒత్తిడిని తగ్గించడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. నా మీద నమ్మకంతో రెండవసారి నామినేట్ చేసిన రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సారధులు డాక్టర్ కిషన్,డాక్టర్ అశోక్, డాక్టర్ దయాల్ సింగ్, డాక్టర్ రవీందర్ రెడ్డి లకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గా రెండవసారి ఎన్నికైన డాక్టర్ పుల్లారావుకు నీలగిరి బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రమేష్,డాక్టర్ విజయకుమార్, డాక్టర్ జార్జి ప్రవీణ్, డాక్టర్ ఏవి శ్రీనివాసరావు, డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి , డాక్టర్ మూర్తి, డాక్టర్ అనిత రాణి, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ దేవదేనం, డాక్టర్ రాజిరెడ్డి, డాక్టర్ హరినాథ్, డాక్టర్ అరుంధతి, డాక్టర్ పద్మ, డాక్టర్ డాక్టర్ కీర్తి, డాక్టర్ ముదబ్బీర్, డాక్టర్ డి శ్రీనివాస్,డాక్టర్ రోహిత్, డాక్టర్ ఇమ్మానియేల్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి డాక్టర్ వేణు, డాక్టర్ నగేష్, తమ హర్షం వ్యక్తం చేశారు.

## సర్పంచ్‌ని సన్మానించిన ఎంపీపీ ఎస్ పాఠశాల బృందం

**కుల్కచర్ల, జనవరి 07, మన సాక్షి:**



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పరిధిలోని ముజాహిద్పూర్ గ్రామంలో సందానిగడ్డ మండల ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్, ఉప సర్పంచ్, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులను మరియు వార్డు సభ్యులను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ... పాఠశాలలో చదివే విద్యార్థులను విద్య తోపాటు నైతిక విలువలను పెంపొందించి విద్యలను అందిస్తామని అన్నారు. పాఠశాలకు విద్య వనరులను పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు షర్ఫుద్దీన్, టి పి సి సి సోషల్ మీడియా ( వార్డ్ సభ్యులు) బీమ్ భాస్కర్, దండు బాలరాజ్, కాంగ్రెస్ నాయకులు ఆర్ వెంకట్ మరియు కారోబర్ యాదయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సర్పంచ్ లసంఘం అధ్యక్షడిగా భాగ్యమ్మ పూల్ సింగ్ నాయక్

**వెల్దండ జనవరి 7 మన సాక్షి:**



వెల్దండ మండలం సర్పంచ్ల సంఘం అధ్యక్షడిగా మర్రిగుంత తండాకు చెందిన వద్యావత్ భాగ్యమ్మ పూల్ సింగ్ నాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచ్లు ఏకాభిప్రాయంతో ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ పోటీలో ఉండగా వారిని బుజ్జగించి భాగ్యమ్మ పోల్ సింగ్ నాయక్ ని బలపరిచినట్టు తెలిపారు. మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులుగా మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, ఉపాధ్యక్షులుగా బండోన్ పల్లి సర్పంచ్ సంగీత శేఖర్ రెడ్డి, పెద్దాపూర్ సర్పంచ్ కేశ మల్ల అనూష కృష్ణ, బైరాపూర్ సర్పంచ్ మంజుల రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా రాచూర్ సర్పంచ్ గున్నేళ్ళ శ్రీనివాసులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారిని శాలు వాలతోసన్మానించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి,కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్ లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**వెల్దండ జనవరి 07 మన సాక్షి:**

వెల్దండ మండల కేంద్రానికి చెందిన మిర్యాల లింగం అనారోగ్యంతో మంగళవారం మృతి చెందడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు కానుగుల జోగయ్య కన్యాకుమారి మృతుని కుటుంబాన్ని పరామర్శించి.. మృతుని భార్య ఊర్మిళకు రూ. 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులను అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ ఎంపీటీసీ లింగం, యువ నాయకులు మధిర మల్లేష్, తుంగ శ్రీను, రామకృష్ణ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాల్వవోడ్డు మున్నేరు వంతెన పై కార్లు, ఆటోల రాకపోకలకు అనుమతి

**ఖమ్మం, జనవరి, 07.మన సాక్షి:-**



సంక్రాతి పండుగ సందర్భంగా వాహనాల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో ఖమ్మం పరిసర ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల జిల్లాలకు వెళ్ళే ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా నేటి నుండి జనవరి 20 వరకు నగరంలోని కాల్వవోడ్డు మున్నేరు పాత వంతెన పై కార్లు, ఆటోల రాకపోకలకు తాత్కాలికంగా అనుమతిస్తున్నట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఖమ్మంలో కేవలం బైపాస్ బ్రిడ్జ్ మీద ఎక్కువ ట్రాఫిక్ వెళ్లడం వలన సాధారణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో కాలవొడ్డు మున్నేరు పాత బ్రిడ్జ్ పైన నుండి ఆటోలు, కార్లు కూడా అనుమతించడం జరుగుతుందని, కావున ప్రజలందరూ గమనించగలరని అన్నారు. కేబుల్ బ్రిడ్జ్ అప్రోచ్ రోడ్ కొరకు రెండు వైపులా తవ్వి ఉన్నందున ప్రజలు ఇరుకు మార్గంలో ప్రయాణించేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తూ ప్రయాణించాలని సూచించారు.

## కదం తొక్కుతూ కదలి రండి

### ఖమ్మం నగరంలో జీపుజాతా.

**ఖమ్మం, జనవరి, 07.మన సాక్షి:-**



భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా జనవరి 18న జరిగే బహిరంగ సభకు వేలాది మంది కదం -తొక్కుతూ కదిలి రావాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వందేళ్లుగా సిపిఐ పని చేస్తుందని అధికార యావ లేకుండా ప్రజల పక్షన నిలిచిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనని ఆయన తెలిపారు. బుధవారం శతాబ్ది ఉత్సవ ముగింపు సభ ప్రచారంలో భాగంగా ఎన్టీఆర్ సర్కిల్, గ్రేయిన్ మార్కెట్, పాత బస్టాండ్ సెంటర్, ముస్తఫానగర్, రోటరీ నగర్, రామన్నపేట, కొత్తగూడెం తదితర ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన సభల్లో జితేందర్రెడ్డి మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఆవిర్భావించిన కమ్యూనిస్టు పార్టీ నాటి స్వాతంత్ర్య పోరాటంలోనూ ఆ తర్వాత నిజాం వ్యతిరేక పోరాటంలోనూ కమ్యూనిస్టు పార్టీ వీరోచిత పాత్ర నిర్వహించిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిందని ఆయన తెలిపారు. భూ సంస్కరణల చట్టం, దున్నేవాడికే భూమి దక్కాలని, బ్యాంకుల జాతీయకరణ, ఇటీవల జాతీయ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం సహా అనేక పోరాట విజయాలను కమ్యూనిస్టు పార్టీ సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ కె జానిమియా, మహ్మద్ సలాం, కొండపర్తి -గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, సిహెచ్ సీతామహాలక్ష్మి, పగడాల మల్లేష్, ఏనుగు గాంధీ, యానాలి సాంబశివరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గాదె లక్ష్మ నారాయణ, తాటి నిర్మల, నూనె శశిధర్, వరదా నర్సింహారావు, బోడా వీరన్న, మందా వెంకటేశ్వర్లు, సిద్ది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ప్రచార జాతాల సందర్భంగా ప్రజా నాట్యమండలి కళాకారులు ప్రదర్శించిన కళారూపాలు ఆకట్టుకున్నాయి. ప్రత్యేకించి సమకాలిన పరిస్థితులను వివరిస్తూ పాడిన పాటలు పలువురిని ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమంలో ఆరెంపుల సతీష్, పల్లెసుద్దుల శ్రీను, మనోజ్, చందర్రావు, శ్రీకాంత్, శాంతి, మృతేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్కూరులో ఇందిరమ్మ ఇళ్ళకు ముగ్గు



**బీర్కూర్ మన సాక్షి: జనవరి 7.**

కామారెడ్డి జిల్లా బీర్కూర్ గ్రామంలో అమీనాబీ కి ఇందిరమ్మ ఇళ్ళకు ముగ్గులు వేసి ప్రారంభించిన సర్పంచ్ ధర్మ తేజ. నిరుపేదలు ఇల్లు లేనివారు ఎవరినైనా తమ సొంత స్థలాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మించుకోవచ్చని నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తానని . ఇల్లు కట్టుకునే వాళ్లకు ప్రభుత్వం తరుపున నుండి వచ్చే అన్ని సదుపాయాలు కల్పిస్తారని ధర్మ తేజ తెపియారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్డ్ నెంబర్ రఘు, నవీన్ దుంపల రాజు, శంషుద్దీన్,రఫీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు నో హెల్మెట్ నో పెట్రోల్

**వేములపల్లి జనవరి 07 మన సాక్షి:**



జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా వేములపల్లి మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి,ప్రజల ప్రాణాలను కాపాడాలనే ముఖ్య లక్ష్యంతో మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ నుంచి పెట్రోల్ బంక్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.సందర్భంగా మిర్యాలగూడ సీ.ఐ , పి .ఎన్. డి. ప్రసాద్, ఎస్.ఐ డి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మానవ నిర్లక్ష్యం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన వల్లే జరుగుతున్నాయని, దీనిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని విద్యా సంస్థలు, బస్టాండ్లు, ప్రధాన కూడళ్లు, డ్రైవర్లఅబశ్రీశ్రీకు రోడ్డు భద్రతపై అవగాహనకార్యక్రమాలు,ర్యాలీలు, ఫ్లెక్సీల తో విస్తృత ప్రచారం చేపడుతున్నట్లు వెల్లఅబశ్రీశ్రీడించారు.ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి తలకు తీవ్ర గాయాలై అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్మెట్ ధరించి వాహనం నడపాలని,హెల్మెట్ లేకుండా పెట్రోల్ బంకుల వద్ద పెట్రోల్ అందించబడదని ఎస్.ఐ స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో మదనపల్లి ఎస్సై కృష్ణయ్య, ఏఎస్ఐ, జమిందార్లు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్, హోంగార్డులు, మహిళా పోలీస్, పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి లక్ష్యం



**గరిడేపల్లి జనవరి 7 మన సాక్షి:**

గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని కుర్రి మహేష్ అన్నారు బుధవారం మండలంలోని తాళ్ల మల్కాపురం సర్పంచుకుర్రీ మహేష్ ను పల్లె దవాఖాన డాక్టర్ డి అశోక్ గారు శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యమగాని శైలజ గారు ఏఎన్ఎం రేణుక గారు ఆశా వర్కర్ కోట జయమ్మ గారు తదితరులు పాల్గొన్నారు

## క్యాబ్ డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటించాలి

### సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

**సూర్యపేట జనవరి 7 మన సాక్షి:**



క్యాబ్ డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటిస్తూ ప్రయాణికుల ధర్మ స్థానాలకు చేర్చాలని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం కోరారు. సూర్యాపేట ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా ఆదేశాల మేరకు క్యాబ్ డ్రైవర్లను ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకుని రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం సూర్యాపేట కొత్త బస్ స్టాండ్ సమీపంలోని క్యాబ్ డ్రైవర్లు మరియు విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ ఐ సాయిరామ్ మాట్లాడుతూ క్యాబ్ డ్రైవర్లు రోజూ అనేకమంది ప్రయాణికులను సురక్షతంగా గమ్యస్థానాలకు చేరవేయాల్సిన బాధ్యత కలిగి ఉంటారని, అందుకే వారు ట్రాఫిక్ నిబంధనలను మరింత కట్టుదిట్టంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, వాహనాల ఫిట్‌నెస్‌పై శ్రద్ధ వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో క్యాబ్ డ్రైవర్ల పాత్ర కీలకమని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా క్యాబ్ డ్రైవర్లలో బాధ్యతాయుత డ్రైవింగ్ పై చైతన్యం కలిగించడమే లక్ష్యమని పోలీసులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట టౌన్ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన



**పెన్ పహాడ్ జనవరి 07 మన సాక్షి:**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఈరోజు పెన్ పహాడ్ మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు జాతీయ రోడ్డు భద్రత అవగాహన ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని పెన్ పహాడ్ ఎస్సై కస్తాల గోపికృష్ణ తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు తమ తల్లిదండ్రులకు వాహనాలపై వెళ్ళున్నప్పుడు పలు జాగ్రత్తలు సూచనలు చేయాలని ఎస్సై కస్తాల గోపికృష్ణ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని త్రిబుల్ రైడింగ్ చేస్తున్న వాహనదారులను పట్టుబడి చేసి జరిమానా విధించడం జరుగుతుందని వాహనదారులు ప్రయాణ సమయంలో ముందు జాగ్రత్త చర్యలు పాటించాలని, వేగంగా వాహనాలు నడపవద్దని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, త్రిబుల్ రైడింగ్ చేయవద్దని విద్యార్థిని విద్యార్థులకు ఎస్ ఐ కస్తాల గోపికృష్ణ అవగాహన కల్పించారు కార్యక్రమంలో మండల విద్యాధికారి నకరికంటి రవి, పోలీసు వారి బృందం పాల్గొన్నారు.

# మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

## ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మ

**సూర్యాపేట జనవరి 7 మన సాక్షి:**



మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, మహిళలపై పెరుగుతున్న వేధింపులు అత్యాచారాలు హింస ను అరికట్టాలని ప్రముఖ అడ్వకేట్ గాదే రమాదేవి, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మ లు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సాయి గౌతమి జూనియర్ కళాశాలలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం 14వ జాతీయ మహాసభల సందర్భంగా ఐద్వా సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళలు -చట్టాలు- అమలుతీరు- అనే అంశంపై సెమినార్లో వారు ప్రసంగించారు.

విద్యార్థినిలకు పలు చట్టాలపై అవగాహన కల్పించిన అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు ప్రతిచోట వివక్షతకు, అన్యాయానికి గురవుతున్నారని, పేరుకు చట్టాలు ఉన్న అవి నిష్పక్షపాతంగా అమలు కావడంలో లోపం జరుగుతుందని వారన్నారు. స్త్రీ , పురుషుల మధ్య సమానత్వం కొరవడిందని, మహిళల సమాన హక్కులు కాల రాయబడుతున్నాయన్నారు. మనువాద దురంకారంతో రోజు రోజుకు బాల్యవివాహాలు, వరకట్న వేధింపులు గృహహింస, పని ప్రదేశాలలో లైంగిక వేధింపులు జరుగుతున్నాయన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో అనేక పోరాటాలు ఉద్యమాలు చేసి చట్టాలను సాధించుకున్న వాటిని సక్రమంగా అమలు చేయడంలో అలసత్వం జరుగుతుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహిళలను నాలుగు గోడలకు పరిమితం చేస్తూ తిరోగమన విధానాలను ముందుకు తెస్తుందన్నారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పదేళ్ల కాలంలో మహిళలు మైనార్టీలు దళితులు అట్టడుగు వర్గాలకు భద్రత కరువైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మేదో వికాసాన్ని, ప్రజాస్వామ్యాన్ని, మహిళలకు ఉన్నత చదువులను మనువాదం సహించలేక పోతుందన్నారు. ఢిల్లీలో నిర్భయ ఘటన జమ్మూ కాశ్మీర్లో కత్వాలు 8 ఏళ్ల ఆసిఫాపై జరిగిన ఉదాంతం మణిపూర్లో రావణకాష్టంలో జరుగుతున్న మహిళలపై దాడులు దురాగతాలు బిల్ కిస్ బాన్ కేసుల్లో నిర్లక్ష్యంగా నిందితుల విడుదల, వారికి కొమ్ము కాయడం మహిళా రెజ్లర్ల పోరాటాన్ని చెవిన పెట్టకపోవడం, నిందితులకే కేంద్ర ప్రభుత్వం అండగా నిలవడం సభ్య సమాజాన్ని నివ్వెర పరుస్తుంది అన్నారు. మనువాదం మహిళలకు స్వేచ్ఛ ఉండకూడదని బానిసలుగా బతకాలని శాసిస్తుంది అన్నారు. మరోవైపు మేజర్లైన యువతీ యువకులు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కును కాలరాస్తూ, కుల దురహాశీకార హత్యలు పెరుగుతున్నాయన్నారు. మీడియాలో స్త్రీలను అసభ్యంగా, అశ్లీలంగా చిత్రీకరించడంతోపాటు అందాల పోటీల పేరుతో ఆమెను మార్కెట్ సరుకుగా దిగజారుస్తున్నారన్నారు. స్త్రీలు, బాలికల పైన,హింస అత్యాచార ఆగాలంటే , కఠినమైన చట్టాలతో పాటు సామాజిక వ్యవస్థలో మార్పు రావాలని వారన్నారు. మహిళల హక్కుల కోసం వీరనారి ఝాన్సీ లక్ష్మిబాయి, మల్లు స్వరాజ్యం, చాకలి ఐలమ్మ, పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వెంకట చంద్ర, ఎల్గూరు జ్యోతి, రాష్ట్ర కమిటీ సభ్యులు మేకనబోయిన సైదమ్మ, జూలకంటి విజయలక్ష్మ, జిల్లా కమిటీ సభ్యురాలు షేక్ ఖజాబి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దావాఖాన ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



**చింతపల్లి. జనవరి 7 మన సాక్షి:**

గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సమయపాలన పాటించి గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించాలని నల్లగొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డి ఎం హెచ్ ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ పేర్కొన్నా రు. బుధవారం చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడ్ పల్లె దావకాన, గొడకొండ్ల వీటి నగర్ ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రాలను వారు ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా మందుల నిల్వలను ల్యాబ్ రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నా రు. ఈ కార్యక్రమంలో వీటి నగర్ ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం డాక్టర్. వంశీకృష్ణ, సూపర్వైజర్లు పద్మ, ఫార్మాసిస్ట్ మాస రవి, ఎం ఎల్ హెచ్ పి శోభ, ఏం ఏం మార్త ఆశ వర్కర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## నేడు తక్కళ్లపహాడ్ లో ఉచిత కంటి వైద్య శిబిరం

**శాలిగౌరారం జనవరి 7 మన సాక్షి:**

శాలిగౌరారం మండలం తక్కళ్లపహాడ్ గ్రామంలో గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటవరకు శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి లేజర్ సెంటర్ సహకారం తో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు గుజిలాల్ శేఖర్ బాబు తెలిపారు.ఈ క్యాంప్ లో అవసరం ఉన్న వారికి మందులు, ఆపరేషన్ కూడా ఉచితంగా సూర్యాపేట ప్రత్యేక బస్సులో తీసుకెళ్లి చేస్తారన్నారు.కంటి సమస్యలు ఉన్నవారు ఆధార్ కార్డు జీరాక్స్ తీసుకొని కంటి వైద్య శిబిరం వద్దకు వచ్చి పరీక్షలు చేయించుకో వాలని తెలిపారు. గ్రామస్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శేఖర్ బాబు కోరారు

## సర్పంచ్ పాలకుడు కాదు సేవకుడు

**తుంగతుర్తి మన సాక్షి:జనవరి 7.**



తుంగతుర్తి పట్టణంలోని పలు వీధులలో మురికి కాలువలు చెత్తాచెదారు లతో దర్శనం చేయడంతో రెండో వార్డులో ఈరోజు నూతన సర్పంచ్ పలువురు వార్డు సభ్యులు మురికి కాలువలను శుభ్రం చేశారు. ఈ గ్రామంలో ఇంకా త్రాగునీటి సమస్య కూడా కొన్ని వీధులలో ఉండడంతో ప్రైవేటు బోర్లను కూడా కాంట్రాక్ట్ తీసుకొని అట్టి బోర్ కలెక్షన్లను వీధులలో నీటి పైపులకు కలిపి ప్రతి వార్డుకు నీరును త్రాగునీరును అందిస్తానని నూతన సర్పంచ్ మల్లెపాక సాయిబాబా ఉప సర్పంచ్ ఎలగందుల శ్రీనివాస్ పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధే లక్ష్యం

**వెల్దండ జనవరి 7 మన సాక్షి:**



గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడమే తమ లక్ష్యమని గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ని తొమ్మిదవ వార్డు మెంబర్ ముదిగొండ కవిత రమేష్ లతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం వార్డులో ఉన్న ముళ్ళ చెట్లను, పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్, ఉప సర్పంచ్ ఎర్ర శ్రీను ముదిరాజ్, వార్డు సభ్యులు పురుషోత్తం చారి, గుద్దేటి కిష్టాల్, ముదిగొండ రమేష్, పుల్లయ్య, మట్ట నాగేశ్వర్ గౌడ్, గోసుల కొండలు, ఖలీల్, తరుణ్, మట్ట భరత్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి గిరి గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని వినతి

**పెన్ పహాడ్ జనవరి 7 మనసాక్ష:**



సట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలి అని పెన్ పహాడ్ తాసిల్దార్ ధారావత్ లాలునాయకు బుధవారం తెలంగాణ రాష్ట్ర రాజ్యాధికార పార్టీ నాయకులు వినతి పత్రం అందజేసినారు ఎస్సీఉఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే వెనుకబడిన తరగతుల (బీసీ) సమగ్ర అభివృద్ధి కోసం చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ,తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ శ్రీ వట్టె జానయ్య యాదవ్ ఆదేశాలతో పెన్పహాడ్ మండల తహశీల్దార్ ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది తెలంగాణ రాష్ట్ర జనాభాలో సగం పైగా ఉన్న వెనుకబడిన తరగతుల సామాజిక, ఆర్థిక స్థితిగతులు మెరుగుపడాలంటే వారికి ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులతో పాటు చట్టపరమైన రక్షణ తప్పనిసరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, పెన్పహాడ్ మండల అధ్యక్షులు ఆవుల అంజయ్య యాదవ,"ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు నరహరి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యగ్గడి మురళి,జిల్లా నాయకులు మామిడి శోభన్ బాబు, యాదగిరి రంగయ్య, మధు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వ విధానాలపై ప్రచార జాత

**గుర్రంపోడు, జనవరి 7, మన సాక్షి:**



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు సంఘం ప్రజా వ్యతిరేక విధానాలపై సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల 8 నుండి 17 వరకు జరిగే ప్రచార జీపు జాతను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం గుర్రంపూడ్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తుందని విమర్శించారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక హక్కులను కాలరాసారని, మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి దాని స్థానంలో విబిజి రాంజీ పేరుతో పేరు మార్చి కొత్త చట్టం తెచ్చారని విమర్శించారు.నూతన విద్యుత్ సవరణ చట్టం 2025 ను తేవడం ద్వారా భవిష్యత్తులో రైతాంగానికి, పేదలకు ఇస్తున్నటువంటి ఉచిత కరెంటును రద్దు చేసే కుట్ర చేస్తుందని అన్నారు.మోడీ ప్రభుత్వం ఈ రెండు సంవత్సరాల కాలంలో నూతన ఆర్థిక విధానాలను వేగంగా అమలు చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పజెప్పుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విధానాలపై రైతు వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జనవరి 26 వరకు ఈ ప్రభుత్వ విధానాలపై పెద్ద ప్రచార క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ ప్రచార జాతలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మనారాయణ, రైతు సంఘం జిల్లా నాయకుడు వనమాల కామేశ్వర్, సిఐటియు మండల కన్వీనర్ పగిడిమర్రి సర్వయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు రేవెల్లి యాదయ్య, జె యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## శివంపేట్ లో మన సాక్షి క్యాలెండర్ ఆవిష్కరించిన తాసిల్దార్

**శివంపేట జనవరి 7 మన సాక్షి:**



ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న పత్రికలు ప్రధాన పాత్ర వహిస్తాయని శివంపేట మండల తాసిల్దార్ కమలాద్రి అన్నారు. మండల కేంద్రమైన శివంపేట తాసిల్దార్ కార్యాలయంలో ఆయన తెలుగు దినపత్రిక మన సాక్షి నూతన సంవత్సరం క్యాలెండర్లను ఉప తాసిల్దార్ శఫయోద్దిన్ తో కలిసి వారు ఆవిష్కరించారు. పత్రికలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో అవగాహన కల్పించడంలో ప్రధాన పాత్ర వహిస్తాయని కూడా ఆయన కల్పించడం ప్రజలను చైతన్యవంతులు చేయడంలో పత్రికలు ప్రధాన పాత్ర వహిస్తాయని చెప్పారు ఉప తాసిల్దార్ శక్యుద్దీన్. ఆర్ ఐ అనిత. నిరంజన్. మండల గిరిజన సంఘం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపతి రాథోడ్. సిబ్బంది తదితరులు ఉన్నారు

## రంభమైన క్రికెట్ టోర్నమెంట్

**బీర్కూర్ జనవరి 7. మన సాక్షి:**



బీర్కూర్ మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిబాఫూలే గ్రౌండ్ లో ఆపిశెట్టి ప్రదీప్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది. ఈ టోర్నమెంట్లో బీర్కూరు మండల్ చుట్టుపక్కల అన్ని గ్రామాల నుంచి క్రీడాకారులు తరలివచ్చారు.

ఈ టోర్నమెంట్ కి సర్పంచ్ ధర్మతేజ ఆపిశెట్టి ప్రదీప్ చిత్రపటానికి పూలమాలవేసి రెండు నిమిషాల మౌనం పాటించి, ఈ టోర్నమెంట్ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీర్కూర్ గ్రామ సర్పంచ్ అరిగే ధర్మాతేజ, ఉపసర్పంచ్ పరమేష్ పంతులు, ఎక్స ఎంపిటీసి సందీప్ ,డాక్టర్ బాలు, శశికాంత్, మీడియా మిత్రులు గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి

**గరిడేపల్లి జనవరి 7 మన సాక్షి:**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కుక్కలకు వెంకన్నగారు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు మండల ముఖ్యకార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి పథకాలు మరుగుదొడ్లు రేషన్ బియ్యం గ్రామ అభివృద్ధికి ఇచ్చేటువంటి 15 ఫైనాన్స్ పథకాలపై కేంద్ర ప్రభుత్వమే నిధులు ఇస్తుందని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని వారు కార్యకర్తలని కోరేరు రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామాలలో బిజెపి జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నర్సింగ్ సైదులు కాంపాటి రాజు చింతలూరు సోమయ్య గారు అనంతు గురవయ్య గారు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేద్దాం

**తుర్కపల్లి, జనవరి 7 మన సాక్షి:**



గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేద్దామని దీనికి గ్రామ ప్రజలు సహకరించాలని సర్పంచ్ సోమల్ల వెంకటేష్ అన్నారు. బుధవారం తుర్కపల్లి గ్రామంలో రామాలయం వద్ద ఏర్పాటుచేసిన మొదటి గ్రామ సభలో గ్రామ సర్పంచ్ పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి అట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. గ్రామంలో కోతుల సమస్య తో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని పంట పొలాలను పాడు చేస్తున్నాయని గ్రామస్తులు సర్పంచ్ దృష్టికి తీసుకురాగా సర్పంచ్ ఇట్టి సమస్యని రెండు నెలల లోపు పరిష్కరిస్తానని గ్రామంలో ఒక్క కోతి లేకుండా చేస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థ సీసీ రోడ్లు ప్రధానంగా ఉన్నాయని ప్రతి సమస్యను కూడా పరిష్కరించి తుర్కపల్లి గ్రామాన్ని మండలంలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె నరేష్, వార్డు సభ్యులు సోమల కరుణాకర్, బండారి రవి, అరవింద్, నజీర్, జాన్సన్,భాగ్యలక్ష్మ ,రమణ, సుమన, కవిత ,గ్రామస్తులు పడాల చంద్రం డొంకిని రాజు గౌడ్ బోయిని సత్తయ్య షేక్ షాదుల్లా గ్రామస్తులు అధికారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను ఆదుకుంటా

**పెన్ పహాడ్ జనవరి 7 మన సాక్షి:**



బాధితుల కుటుంబాలను ఆదుకోవడమే మా లక్ష్యం యని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల సురేష్ రావు తెలిపారు. బుధవారం పెన్ పహాడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు కాలిపోయిన బాధిత కుటుంబ సభ్యులు అందిమల్ల శేఖర్. ఏసమ్మ లను పరామర్శించి ఓదార్చి ఆ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముత్తినేని శ్రీనివాస్. ముత్తినేని మట్టయ్య. నకిరేకంటి కేకే వెంకన్న.. వార్డు మెంబర్లు బొల్లెద్దు లావణ్య. నెమ్మాని సందీప్.గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మ కంటి కృష్ణయ్య. మేకపోతుల మట్టయ్య. దేవులపల్లి అంజయ్య. లక్ష్మనారాయణ. మీసాల సైదులు. .బాదే శ్రీనివాస్. కళంచర్ల లింగయ్య. వీరబోయిన సైదులు.పాల్గొన్నారు.

# ఆర్.డి.ఆర్ ఎస్సారెస్పీ స్టేజి 2 కి నీటిని విడుదల

## విడుదల చేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

**తుంగతుర్తి మన సాక్షి: జనవరి 7.**



తుంగతుర్తి నియోజకవర్గపరిధిలోని జనగం జిల్లా కొడకండ్ల లోని ఆర్డిఆర్ ఎస్సారెస్పీ స్టేజి 2 కల్వకు బయన్న వాగు రిజర్వాయర్ నుండి యాసంగి 2026 పంటలకు బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నీటి విడుదల ద్వారా వందల ఎకరాల పంటలకు సాగునీటి కి కష్టాలు తీరనున్నాయి అని ఆయన అన్నారు. తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాల రైతులకు సాగునీరు అందుతుంది అని అన్నారు. వార బందు ప్రతిపాదికన బయన్న వాగు రిజర్వాయర్ నుండి యాసంగి పంటలకు నీటిని విడుదల చేయనున్నారు. ఏప్రిల్ వరకు నీటిని విడుదల చేయనున్నట్లు తెలియజేశారు. ఈకార్యక్రమంలో తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరేష్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జనార్ధన్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కందుకూరి లక్ష్మయ్య. జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ తోపాటు పలు మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష లు పలు మండలాల నాయకులతోపాటు గ్రామ శాఖ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పలు మండలాల రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవం

**తుంగతుర్తి మన సాక్షి:జనవరి 7.**




తుంగతుర్తి పట్టణంలోని మెయిన్ రోడ్డుపై ఉన్న జూనియర్ కోర్టు నుండి భారీ ర్యాలీతో అటు పోలీస్ అధికారులు ఆర్ఎంపీ డాక్టర్లు జూనియర్ కోర్టు లాయర్లు కోర్టు కక్ష దారులు భారీ ర్యాలీతో మెయిన్ రోడ్డు పై తెలంగాణ చౌరస్తా వద్ద పట్టణ ప్రజలను ఉద్దేశించి జూనియర్ జడ్జి గౌస్ పాషా మాట్లాడుతూ మన రాష్ట్రంలో యువత డ్రగ్స్ తో పాటు గుట్కా గంజాయి మాదకద్రవ్యాలు సిగరెట్ మొదలగునవి చెడు అలవాటులను సైతం దూరంగా ఉంచాలని పిలుపునిచ్చారు విద్యార్థులు చదువుతోపాటు సంస్కారం క్రమశిక్షణ చాలా కీలకమని పేర్కొన్నారు. అదేవిధంగా జూనియర్కోట్ భారతదేశం అధ్యక్షులు అనపర్తి జ్ఞాన సుందర్ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత చెడు మార్గంలో నడవకుండా ఎలాంటి డ్రగ్స్ అంబర్ గుట్కా లాంటి మత్తు పానీయాలు తీసుకోకుండా చెడు అలవాట్లకు బానిసలు కాకుండా ఉన్నప్పుడే డ్రగ్స్ రహిత సమాజంగా ఏర్పడుతుందని ఆయన పిలుపునిచ్చారు ఈ ర్యాలీలో పోలీస్ ఎక్సైజ్ శాఖ అధికారులు కోర్టు నుండి తెలంగాణ తల్లి చౌరస్తా వరకు డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్లే కార్డులతో నినాదాలు చేశారు. తుంగతుర్తి సీఐ నరసింహారావు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం క్రమశిక్షణ చాలా అవసరం అన్నారు . కార్యక్రమంలో జూనియర్ లాయర్లు , కార్యంగుల వెంకటేశ్వర్లు. పలువురు లాయర్లు ఎక్సైజ్ సీఐ రజిత ఎక్సైజ్ ఎస్సైలు వారితోపాటు ఆర్ఎంపీ డాక్టర్లు ఆర్ఎంపీ డాక్టర్ల అధ్యక్షులు పప్పుల వెంకన్న ఆధ్వర్యంలో పలువురు పాల్గొన్నారు.

## టి ఎన్ జీ వో పట్టణ అధ్యక్షునిగా సత్యనారాయణ



**నారాయణపేట టౌన్, జనవరి 07 మన సాక్షి:-**

తెలంగాణ నాన్ గెజిటెడ్ యూనియన్ పట్టణ అధ్యక్షునిగా సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల అధికారి దామోదర్ ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. పట్టణ అధ్యక్షునిగా సత్యనారాయణ, (సీనియర్ అసిస్టెంట్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి), ప్రధాన కార్యదర్శిగా మధుసూదన్ (ఎంఆర్ఐ తాసిల్దార్ కార్యాలయం నారాయణపేట) ను ఎన్నుకున్నారు. మిగతా కార్యవర్గాన్ని కూడా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా జేఏసీ చైర్మన్ రాజీవ్ రెడ్డి, కార్యదర్శి చంద్రనాయక్, డీఈవో ఆఫీస్ సూపర్డెంట్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీల పరిశీలన




**మందమర్రి రూరల్, 07జనవరి మన సాక్షి:**

మందమర్రి మండలంలోని చిర్రకుంట.శంకర్పల్లి.సారంగపల్లి గ్రామాలలోని నర్సరీలు మరియు ఇందిరమ్మ గృహాల పనులను బుధవారం మండల ప్రజా పరిషత్ అధికారి రాజేశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రతి గ్రామానికి 10 వేల మొక్కలు తయారు చేయటానికి మట్టి సంచులను తయారు చేయాలని నాటిన విత్తనాలకు రోజు నీళ్లు పోయాలని మొలకెత్తిన వాటిని జాగ్రత్తగా కాపాడాలని తెలియజేశారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తగు సూచనలు చేస్తూ ఇండ్ల పనులు పూర్తి చేసుకోని పంచాయతీ కార్యదర్శులకు తెలియచేయాలని అన్నారు. మండల ప్రజా పరిషత్ అధికారి తో గ్రామ కార్యదర్శులు రాజేష్ పుప్పాల సవ్య ఆయా గ్రామాల ఎఫ్ఏ లు ఉన్నారు.

## దేవస్థానం నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతి



**శివంపేట జనవరి 7మన సాక్షి:**

మండల కేంద్రమైన శివంపేట లోని ఎక్కడైనా సద్గురు సేవలల్ మహారాజు దేవస్థానం నిర్మాణానికి స్థలం కేటాయించేటట్లు కృషి చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మరెడ్డికి సర్పంచులు లకావత్ తేజస్విని. రాజేందర్ నాయక్. బిక్య తాండ సర్పంచ్ విజయ్ నాయక్. లో వెంటనే స్థలం కేటాయించాలని వినతి పత్రం అందజేశారు శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ మందిరం నిర్మాణానికి స్థలం కేటాయించేటట్టు వెంటనే చర్యలు తీసుకున్నట్టు చూడాలని ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మరెడ్డికి వారు విజ్ఞప్తి చేశారు. శివంపేట్ మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు తాటి పవన్ గుప్తా. గిరిజన సంఘాల నాయకులకు తదితరులు ఉన్నారు

## గొడకొండ్ల లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**చింతపల్లి. జనవరి 7 మన సాక్షి:**



చింతపల్లి మండల పరిధిలోని గొడకొండ్ల గ్రామంలో గతంలో పేరుకుపోయిన డ్రైనేజ్ వ్యవస్థను హైదరాబాద్ నాగర్జున సాగర్ రహదారి వెంట నున్న మురికి కాలువలను పూర్తిగా స్థానిక సర్పంచ్ కాశిగోని వెంకటయ్య దగ్గరుండి పూర్తిగా ప్రక్షళన గావిస్తున్నారు. అదేవిధంగా గ్రామంలో మంచినీటి సమస్య విద్యుత్ సమస్య పై దృష్టి సారించారు, ప్రతినిత్యం పారిశుద్ధ్య కార్మికులచే గ్రామాన్ని పరిశుభ్రంగా తయారు చేస్తున్నారు. రోడ్డుపై ఎలాంటి చెత్తచెదారాలు పడవేయకుండా వ్యాపారస్తులతో చర్చిస్తూ సమూహంగా ముందుకు వెళ్తున్నారు. అదేవిధంగా వీధిలైట్లు ప్రతి వాడవాడల లేనిచోట్ల ఫిట్ చేయిస్తున్నారు. స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అంటూ ముందుకు కదులుతున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి గ్రామ యువకులు, గ్రామ పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**నారాయణపేట టౌన్, జనవరి 07 మన సాక్షి:-**



ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని పారా లీగల్ వాలంటీర్ పద్మావతమ్మ అన్నారు. బుధవారం నారాయణపేట మండలం పిల్లిగుండ్ల తాండ గ్రామంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రహదారి భద్రత 2026 వారోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రత నియమాలపై గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదని ద్విచక్ర వాహ నాలు నడిపేటప్పుడు శిరస్త్రాణం తప్పకుండా ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ సీతమ్మ, ఉప సర్పంచ్ బాస్ నాయక్, వార్డ్ మెంబర్స్, సెక్రటరీ తిమ్మప్ప గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## న్యూట్రిషన్ పరిశ్రమపై చర్యలకు వినతి

**శివంపేట, జనవరి 7 మన సాక్ష :**



శివంపేట మండలంలోని సూక్ష్మ ఎనిమో న్యూట్రిషన్ ప్రైవేట్ పరిశ్రమ వలన నవపేట గ్రామ రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పెద్ద పెద్ద గుంతలు తీసి వ్యర్థ జలాలు వలన పారబోయడం వలన రైతుల పంటలు భూగర్భ జలాలు కలుషితమై రైతులకు నష్టం జరుగుతుందని కంపెనీ పరిశ్రమలపై వెంటనే చర్యలు తీసుకోవాలని మండల కేంద్రమైన శివంపేట తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కమలాద్రికి వినతి పత్రం అందజేసిన ఆ గ్రామానికి చెందిన మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్ల రవి గౌడ్. గ్రామ ఉపసర్పంచ్ నల్ల హరి గౌడ్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుకుపల్లి సురేందర్ రెడ్డి నరసింహారావు విష్ణువర్ధన్ రెడ్డి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. భూగర్భ జలాలు వ్యర్థ జరాల వల్ల రైతుల పంటలు కూడా నష్టం జరుగుతుందని ఆ కంపెనీ యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## 9న ఉచిత మెగావైద్యశిభిరం

**నారాయణపేట టౌన్, జనవరి 07 మన సాక్షి:-**

జిల్లా కేంద్రంలోని సివిల్ లైన్ లో ఉన్న గీత మల్టి స్పెషాలిటి హాస్పిటల్ వారి వార్షికోత్సవం సందర్భంగా వారి ఆధ్వర్యంలో స్త్రీ వైద్యం, జనరల్ సర్జరీ, ఆర్థో పెడిక్, మూత్ర సంధిత వ్యాధులపై ఈనెల 9న శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు గీత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. గీత విశ్వనాథ్ తెలిపారు. ప్రఖ్యాత వైద్య నిపుణులచే ఈ ఉచిత మెగా వైద్య శిబిరం ఉదయం 9గంటలనుండి మధ్యాహ్నాము 2గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉచిత ఓపి ల్యాబ్ పరీక్షలు, 3500/- రూపాయల విలువ బి యం డి స్కాన్ పరీక్షలు ఉచితంగా చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇట్టి సువర్ణ అవకాశాన్ని జిల్లా ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆమె కోరారు.

## మున్సిపల్ ఎన్నికలలో బిజెపి సత్తా చాటాలి: రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్

**శంకర్పల్లి: జనవరి 07: (మన సాక్షి:):**



మున్సిపల్ ఎన్నికలలో బిజెపి సత్తా చాటాలని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం అన్నారు. బుధవారం శంకర్పల్లి మున్సిపల్ కేంద్రంలోని డిఎంఆర్ గార్డెన్ లో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో భాజపా అభ్యర్థులు సత్తాచాటాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో భాజపా అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు అంజన్ కుమార్ గౌడ్, కంజర్ల ప్రకాష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాములు గౌడ్, సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవ్ కన్నా, శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి భయానంద్, నాయకులు కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, సురేష్, వీరేందర్, మధు మోహన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజ్ కుమార్, లోకేష్, రాజేష్ గౌడ్, సతీష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకునిరావాలి

### మార్కెట్ కమిటి చైర్మెన్ సదాశివ రెడ్డి.

**నారాయణపేట టౌన్, జనవరి 07 మన సాక్షి:-**



నారాయణపేట జిల్లా కేంద్రం లోని మినీ క్రీడా మైదానంలో పీఎం శ్రీ పాఠశాలల జిల్లా స్థాయి క్రీడా పోటీలు బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి ఘనంగా ప్రారంబించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ జిల్లాలో 19 పాఠశాలలు పీఎం శ్రీ పథకానికి ఎంపికైనాయని తెలిపారు. ఈ పథకం ద్వారా పాఠశాలలకు ప్రత్యేక నిధులు విడుదలైతాయని, దానిలో భాగంగానే పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. జిల్లాలో నుంచి ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకుని రావలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్. జిల్లా సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి 19 పాఠశాలలకు చెందిన 600 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారని, గెలుపొందిన టీం లను రాష్ట్ర స్థాయి పోటిలకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఇట్టి పోటీలు రెండు రోజులు ఉంటాయని, మొదటి రోజు ఖో-ఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించామని తేలిపారు. రెండో రోజు కబడ్డీ, అథ్లెటికీ, ఫుట్ బాల్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అదికారులు ఎం ఓ ఓ విద్య సాగర్, సెక్టోరియల్ అధికారులు నాగర్జన రెడ్డి, శ్రీనివాసులు, వ్యాయాము ఉపాధ్యాయులు నర్సింలు సాయినాథ్. రత్నయ్య, రమణ, బాల్ రాజు, వెంకటేష్, స్మార్గారెడ్డి, వెంకటేష్, శ్రీధర్ గౌడ్, చంద్రశేఖర్, ఆనంతసేన, పారిజాత, బసంతరిక్ష, చంద్రశేఖర్, ఆంజనేయులుపాల్గొన్నారు

## సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా కల్లూరి

**శివంపేట జనవరి 7 మన సాక్షి:**



శివంపేట్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా ఏదుల్లాపూర్ గ్రామ సర్పంచ్ కల్లూరి హనుమంత్ రావు ఏకరాగ్జీవంగా ఎన్నుకున్నారు. శివంపేట మండలంలోని చండి ఫంక్షన్ హాల్లో జరిగిన మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శివంపేట మండలంలోని చండి గ్రామ సర్పంచ్ గైన భేటీ ప్రవీణ్ గౌడ్ ను మండల ప్రధాన కార్యదర్శిగా. ఉపాధ్యక్షులుగా మర్రి సుజాత ఉసిరిక పల్లి సర్పంచ్. టీ క్యా దేవమ్మ గూడెం తండా సర్పంచ్ లకావత్ తేజస్విని రాజేందర్ నాయకులు మండల ఉపాధ్యక్షులుగా. గౌరవ అధ్యక్షులుగా నవ పేట సర్పంచ్ ఏనుగు అశోక్ రెడ్డి. ఎస్ నారాయణరావు చిన్న గొట్టిముక్కల. చెన్నాపూర్ సర్పంచ్ ఆకుల కొమరయ్య. కొత్తపేట సర్పంచ్ రాములు. కార్యదర్శులుగా గుణం గారి రాజు తిమ్మాపూర్ సర్పంచ్. గూడూరు గ్రామ సర్పంచ్ బ్యాగరి నర్సయ్య. సీతారాం తండా సర్పంచ్ సహదేవ్. బి క్యా తాండ సర్పంచ్ విజయ్ నాయక్. బొజ్జ తండా సర్పంచ్ రమేష్ నాయక్. మగ్గంపూర్ సర్పంచ్ సోము కృష్ణవేణి అశోక్. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా సర్పంచ్ల ఫోరం ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకటేశం. శివంపేట్ మండల సర్పంచ్ల ఫోరం సభ్యులను నూతన కమిటీని శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ ఎంపీపీ హరికృష్ణ జిల్లా గ్రంథలయం మాజీ చైర్మన్ చంద్ర గౌడ్. మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా. మండల పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్. మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు తాటి పవన్ గుప్తా. నాయకులు కే యాదా గౌడ్. రాజేందర్ నాయక్ సర్పంచులు నాయకులు తదితరులు సన్మానించి అభినందించారు

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

## ప్రైవేట్ గా వైద్య సేవలు అందిస్తున్న ప్రభుత్వ డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

**దమ్మపేట,జనవరి 07, మన సాక్షి:**



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆధార్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ్ గౌడ్ డిమాండ్ చేశారు.

మంగళవారం ఖమ్మం జిల్లా సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రోగులతో మాట్లాడి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేశవ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సకాలంలో అందుబాటులో ఉండటం లేదని తెలిపారు. దీని వల్ల అత్యధికంగా ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద రోగులు అనేక అవస్థలు పడుతున్నారని వెల్లడించారు. అంతేకాకుండా ప్రభుత్వ డాక్టర్లు తమ సొంతంగా ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఏర్పాటు చేసుకొని రోగులను అక్కడకు తరలిస్తూ అధిక మొత్తంలో ఫీజులు దండుకుంటున్నారని ఆరోపించారు.

అటువంటి డాక్టర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలు అత్యధికంగా ప్రభుత్వ హాస్పటల్ కు వస్తారని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆధార్ పార్టీ . అశ్వారావుపేట. నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్తయ్య దొర . పినపాక నియోజకవర్గం . ఇంచార్జ్.నరేష్. సత్తుపల్లి. నియోజకవర్గ ఇన్చార్జ్ .కొమ్ము.విజయ్ కుమార్. తుంగ.విజయలక్ష్మి.బాధ్యులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరి క్షమమే ధ్యేయంగా పని చేస్తా



**కొల్చారం, జనవరి 07, మన సాక్షి:**

తన మీద నమ్మకం తో సర్పంచ్ గా గెలిపించిన ప్రతి ఒక్కరి క్షమమే ద్యేయంగా కృషి చేస్తానని సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ ( గజినీ) స్పష్టం చేశారు. బుధవారం అప్పాజిపల్లి గ్రామ పంచాయతి కార్యాలయ ఆవరణలో చారి హాస్పిటల్ మెదక్ వారిచే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య క్యాంపుకు ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చిన వారికీ డాక్టర్ లు రమణారెడ్డి, హరిప్రియ లు బీపీ షుగర్ థైరాయిడ్ పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణి చేశారు. అవసరమైన మెరుగైన చికిత్స కోసం మెదక్ కు తరలిస్తున్నట్టు సర్పంచ్ నాయిని వెంకగౌడ్ (గజినీ )పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో ఉపసర్పంచ్ నర్సింలు, వార్డ్ మెంబెర్స్ సదాల నర్సిములు, కదూరి సుశీల, రామాంజం, వీరేషం, గ్రామ ప్రజలు అక్కమ్మ కిషన్, చింతల షేకులు, సదాల వెంకటేశం,తదితరులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వ న్యాయవాదులను అభినందించిన జిల్లా జడ్జి

**నారాయణపేట టౌన్, జనవరి 07 మన సాక్షి:**



కేంద్ర ప్రభుత్వ న్యాయవాదులు గా నియమించబడిన ముగ్గురు న్యాయవాదులను బుధవారం నారాయణపేట జిల్లా జడ్జి బోయ శ్రీనివాసులు అభినందించారు.తమ నియామక పత్రాలను కేంద్రప్రభుత్వ న్యాయవాది అదనపు న్యాయవాదులు బుధవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులుకు కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘు వీర్ యాదవ్, అదనపు న్యాయవాదులు నందు నామాజీ,కురుమన్న గౌడ్ కలిసి కేంద్ర ప్రభుత్వం తరపున తమకు వచ్చిన నియామక పత్రాలు జీవోను కాపీలను జిల్లా జడ్జికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ వారిని అభినందిస్తూ మీ విద్యుక్త ధర్మాన్ని ,నియమాలకు అనుగుణంగా పని చేయాల్సిందిగా సూచించా రు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు చెన్నారెడ్డి, మల్లి కార్జున్,ఎస్ నారాయణ, మాజీ ఏజీపీ సతీష్ గౌడ్, భరత్ కుమార్ , రాజురెడ్డి, రాములు, రామ్మోహన్, నర్సింలు, వినోద్ , దినేష్, లక్ష్మపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ పై ప్రత్యేక సమావేశం



**శేరిలింగంపల్లి 07 జనవరి మన సాక్షి:**

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ సౌలభ్యం దృష్ట్యా బుధవారం ఎస్ విఎంగ్రాండ్ హొటల్, అల్విన్ ఎక్స్ రోడ్ వద్ద డీసీపీ మెడ్చల్ ట్రాఫిక్ రంజన్ రత్న కుమార్, ఏడీసీపీ వీరన్న ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు,ఏపీఎస్ ఆర్టీసీ,టిఎస్ఆర్టిసి అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో డీసీపీ ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు ఏపీఎస్ ఆర్టీసీ,టిఎస్ఆర్టిసి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు:బస్సులు కేవలం కేటాయించిన బస్ స్టాప్‌ల వద్ద మాత్రమే ఆగాలి. ఈ సమావేశంలో ఏసీపీ ట్రాఫిక్ కూకట్‌పల్లి వెంకటయ్య,ఏసీపీ ట్రాఫిక్ బాలానగర్ గిరి ప్రసాద్,ఏసీపీ ట్రాఫిక్ మెడ్చల్ వెంకట్ రెడ్డి,కేపిహెచ్‌బి, కూకట్‌పల్లి, జీడిమెట్ల, అల్వాల్, మెడ్చల్, బాలానగర్, ఆర్సీపురం, కొల్లూర్ ట్రాఫిక్ ఎస్ హెచ్ ఓలు పాల్గొన్నారు.

## మధ్యహ్న బోజన కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

**దమ్మపేట, జనవరి 07, మన సాక్షి:**



మద్యహ్న బోజనం కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు బిల్లులు వెంటనే విడుదల చేయాలని సమస్య లతో కూడిన వినతిపత్రం బుదవారం యంఈవో లక్ష్మి కి సి ఐ టి యు ఆద్వర్యంలో అందజేశారు. ఈ సందర్బంగా సి ఐ టి యు మండల కన్వీనర్ మురహరి రఘు మాట్లాడుతు మద్యహ్నం బోజనం కార్మికులు అనేక కష్టాలు పడి విద్యార్థులు కు వండి పెడుతున్న నెలల తరబడి వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం మాత్రం కార్మికులు సమస్య లు పరిస్కరించటం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలో రావడానికి మద్యహ్నబోజనం వర్కర్స్ కు పదివేల రూపాయలు వేతనం ఇస్తామని చెప్పి నేటికీ ఆ వాగ్దానం పూర్తిగా మర్చిపోయింది అని అన్నారు. మద్యహ్నబోజనం కార్మికుల కు పెంఢింగ్ సమస్య లు పరిష్కరించాలని, కనీస వేతనం పద్దెనిమిదివేల రూపాయలు వేతనం ఇవ్వాలని, రెండు జతల కాటన్ యూనిఫామ్ ఇవ్వాలి అని, కార్మికుల ను అక్రమంగా తొలగించకూడదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు సత్యవతి, రాములమ్మ, ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## డ్రాపౌట్ విద్యార్థిని బడిలో చేర్పించిన సి ఆర్ పి

**గోదావరిఖని టౌన్ జనవరి 7 మన సాక్షి:**



తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో బడి బయటి పిల్లలను గుర్తించే కార్యక్రమం లో భాగంగా బుధవారం పి కే ఆర్ కాలనీలో ఆరు నెలలుగా పాఠశాలకు వెల్లని డ్రాపౌట్ విద్యార్థి తంతు మీరా బాయి సమాచారాన్ని ఉపాద్యాయుడు ప్రశాంత్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ రామ్ కుమార్ కు సమాచారం అందించారు. వెంటనే విద్యార్థి ఇంటికి వెళ్లి డ్రాప్ ఔట్ కి గల కారణాన్ని విద్యార్థిని తల్లి తండ్రులను అడిగి తెలుసుకున్నారు. ఆధార్ కార్డు లేని కారణంతో హాస్టల్ లో చేర్పించ లేకపోయామని విద్యార్థిని తల్లి తండ్రులు చెప్పారు. వెంటనే క్లస్టర్ రిసోర్స్ పర్సన్ రామ్ కుమార్ దుర్గయ్యపల్లి ప్రభుత్వ ప్రాథమికకోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురా లు రేణుక తో మాట్లాడి విద్యార్థిని ఆరవ తరగతిలో చేర్పించాడు.

## బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి

**గోదావరిఖని జనవరి 7 మన సాక్షి:**



రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి వెళ్లిపోయే లక్ష్యంగా ప్రతి కార్యకర్త క్రమశిక్షణ సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర బిజెపి నాయకురాలు సోమవారం లావణ్య పిలుపునిచ్చారు.ఎ బుధవారం స్థానిక దుర్గా నగర్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీజేపీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. బలమైన నాయకత్వం ఉన్నప్పుడే ప్రజలకు సంక్షమం, భద్రత, అభివృద్ధి సాధ్యమవు తాయని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఉండి పార్టీ విధానాలను స్పష్టంగా వివరించాలని సూచించారు. రామగుండం నియోజకవర్గంలో కూల్చివేతలు, కమిషన్లు కాంగ్రెస్ నేతల దినచర్యగా మారాయని ఆరోపించారు. అక్రమాలపై ప్రశ్నిస్తే కేసులు పెట్టడం అలవాటైందని, అర్ధరాత్రి కూల్చివేతలతో ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయని అన్నారు. చిరు వ్యాపారుల దుకాణాలు కూల్చివేసి వారిని రోడ్డున పడేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు.కూల్చివేతలపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రచార ఆయుధంగా మార్చుకోవాలని, కాషాయ జెండా ఎగరవేయడానికి సిద్ధంగా ఉండాలని కార్యకర్తలను కోరారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు పెద్దపల్లి రవీందర్, మహావాది రమన్నా, బీఎంఎస్ నాయకులు చల్లా సత్యనారాయణ శోభ,మాజీ మండల్ అదీక్ష్యలు,దాసరి శ్రీనువాస్,సోమారపు అరుణ్ కుమార,శివరాం స్టేట్ ఎస్సీ ఎగ్జిక్యూటివ్ మెంబెర్, బూడిద రమేష్,నవీన్ గౌడ్,కార్పొరేటర్ అభ్యర్థులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దీపికలు పంపిణీ

**నారాయణపేట టౌన్, జనవరి 07 మన సాక్షి:**



నారాయణపేట మండలం జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో బుధవారం తెలంగాణ ప్రభుత్వము పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు తెలుగు, హిందీ, ఆంగ్లము అభ్యాస దీపికలను ప్రధానోపాధ్యాయురాలు భారతి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు అవసరాలను దృష్టి లో పెట్టుకుని పదవ తరగతి విద్యార్థుల కోసం ఈ అభ్యాస దీపిక తయారు చేయడం జరిగిందనీ పేర్కొన్నారు. ఈ అభ్యాస దీపిక పాఠాలలోని ముఖ్యాంశాలను విద్యార్థులు తేలికగా అర్థం చేసుకునేలా స్వీయ అభ్యాసనానికి అనుకూలంగా రూపొందించబడిందని, తరగతిలో బోధనభ్యాసన కార్యక్రమాలు వర్క్ షీట్లు, డిజిటల్ తరగతుల ద్వారా పొందిన జ్ఞానాన్ని మరింత బలపరచడానికి ఈ స్వీయపఠన సామాగ్రి ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. ప్రతి పాఠంలోని కవి పరిచయం పాఠ్యంలోని ముఖ్యంశాలు పద్యాలు, ప్రతిపదార్థాలు స్వీయ రచన సుజనాత్మకత పదజాలము వ్యాకరణాంశాలు పరిచిత అపరిచిత పద్య గద్యాలు మొదలగు అంశాలను అవగాహన చేసుకోవడంతోపాటు వాటిని అభ్యాసన చేసేందుకు ప్రశ్నలు కూడా ఇవ్వబడ్డాయి వీటి ద్వారావిద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు సులభంగా సంసిద్ధులు కావచ్చు అని తెలిపారు. ఈ అభ్యాస దీపికలు ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకానికి ప్రత్యామ్నాయంగా కాకుండా సహకారిగా వినియోగిస్తూ విద్యార్థులకు తగిన సూచనలు ఇస్తూ దిశనిర్దేశం చేయాలనీ ఇందులో గల అభ్యాసాలు విద్యార్థులు స్వయంగా చేసేలా ప్రోత్సహించాలన్నారు.ఈ అభ్యాస దీపిక వల్ల విద్యార్థులు ఎక్కువ శాతం ఉత్తీర్ణత సాధించడానికి అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మధు, విజయ, మధుసూదన్, భాను ప్రకాష్, లక్ష్మణ్, ప్రతాప్, శశిరేఖ, శిరీష, మంగళ, నిర్మల, శ్రీదేవి, రఘురాం రెడ్డి, వెంకటేష్ లు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

**నారాయణపేట టౌన్, జనవరి 07 మన సాక్షి:-**



విద్యార్థులు చదువు, క్రీడలను సమాన ప్రాధాన్యత ఇచ్చి ఆకాశమే హద్దుగా ముందుకు సాగాలని నారాయణపేట డీఎస్పీ నల్లపు లింగయ్య సూచించారు. తెలంగాణ స్పోర్ట్స్ అథరిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సీఎం కప్ 2025- 26 క్రీడా పోటీల సందర్భంగా రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో బుధవారం సీఎం కప్ టార్చ్ ర్యాలీని స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివ రెడ్డి తో కలిసి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, చదువు కు కూడా చాలా ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి వారిని అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనేలా చేయడమే లక్ష్యంగా సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణించి ఈ ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. కాగా సీఎం కప్ టార్చ్ ర్యాలీ మినీ స్టేడియం నుంచి సత్య నారాయణ చౌరస్తా,పాత బస్టాండ్ సెంటర్ చౌక్ మీదుగా దామరగిద్ద కు చేరుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వెంకటేష్ శెట్టి, మార్కెట్ కమిటి డైరెక్టర్ శరణప్ప, ఎస్ ఐ వెంకటేశ్వర్లు, పీడీ గొడుగు నర్సిములు, వ్యాయామ ఉపాధ్యాయులు సాయి, అనంత సేన, బాల్ రాజ్, రమణ, రత్నయ్య, అక్తర్ పాషా, మైనార్టీ గురుకుల కళాశాల, బీసీ బాలికల జూనియర్ కళాశాల, స్థానిక క్రికెట్ అకాడమీ క్రికెటర్లు, సీనియర్ క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ప్రారంభించిన మంత్రి వివేక్



**మందమర్రి రూరల్, జనవరి 07, మన సాక్షి:**

మందమర్రి నుండి వయా రామకృష్ణాపూర్ మంచిర్యాల వరకు నూతనంగా బస్సు ప్రారంభోత్సవం బుధవారం స్థానిక చెన్నూరు ఎమ్మెల్యే కార్మిక ఉపాధి శాఖామాత్యులు గడ్డం వివేక్ వెంకటస్వామిప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచిర్యాల నుండి మందమర్రి మార్కెట్ మరియు రామకృష్ణాపూర్ మీదుగా ఆర్టీసీ బస్సు నడపాలని ప్రజల అభిప్రాయం మేరకు ఆర్టీసీ మంత్రి పొన్నంప్రభాకర్ ను కోరడం జరిగిందని అందుకు మంత్రి వెంటనే స్పందించి నాలుగు బస్సులను మంజూరు చేయడం జరిగిందని అన్నారు ఈ బస్సును రోజుకు 8ట్రిప్పులు నడిపించడం జరుగుతుందని అన్నారు.అలాగే మందమర్రి నుండి హైదరాబాదు వెళ్లడానికి ఒక బస్సును వేయాలని పొన్నం ప్రభాకర్ ను కోరినట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా మనసాక్ష 2026 క్యాలెండర్ను మంత్రి వివేక్ వెంకటస్వామి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు గ్రామ పంచాయతీల సర్పంచులు మందమర్రి పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## టి-ఏఈఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా ప్రణయ్

**పెన్ పహాడ్ జనవరి 7 మన సాక్షి:**



తెలంగాణ ఏఈఓ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా పెద్దపంగా ప్రణయ్ ఎన్నికయ్యారు. టీఎన్జీవో భవన్ సూర్యాపేట నందు సూర్యాపేట జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారుల జిల్లా ఎన్నికలు నిర్వహించడం జరిగింది. సూర్యాపేట జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారుల అధ్యక్షునిగా శ్రీ పెద్దపంగ ప్రణయ్‌షా(ఏఈఓ ధూపహాడ్) , కార్యదర్శిగా ధరావత్ మనోజ్ (ఏఈఓ పొనుగోడు), ట్రెజరరీగా షేక్ ముస్తఫా( ఏఈఓ లింగగిరి ) మరియు అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఆతుకూరి ఉప్పయ్య ( ఏఈఓ బృందావనపురం)మరియు అసోసియేషన్ మెంబెర్స్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎలక్షన్ ఆఫీసర్గా టీఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి దున్న శ్యామ్ పాల్గొన్నారు, అబ్జర్వర్లుగా నల్లగొండ టీఏఈఓ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం పాల్గొన్నారు.

# జిల్లాలో దొంగతనాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ.

## నేరస్తులకు కఠిన హెచ్చరిక.. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ,జనవరి 7,మన సాక్షి:.



జిల్లా పరిధిలో ఇటీవల కాలంలో తరచూ దొంగతనాలు,చోరీలు, చైన్ స్నాచింగ్, ద్విచక్ర వాహనాల చోరీలు, ఇళ్లలో చోరీలు వంటి నేరాలకు పాల్పడుతున్న అలవాటైన నేరస్తులపై జిల్లా పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరించనున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు.జిల్లాలో గతంలో దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులందరినీ జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రానికి హాజరు పరచి కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించి, నేరాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో నేరాలనుమానుకొని,సమాజంలో గౌరవప్రదమైన, చట్టబద్ధమైన జీవితం గడపాలని వారికి సూచనలు ఇచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో నేరాలకు అలవాటుపడిన వ్యక్తుల కదలికలపై పోలీస్ శాఖ ఇప్పటికే ప్రత్యేక నిఘా బృందాలు, నైట్ పెట్రోలింగ్ టీములు, సీసీటీవీ నిఘా వ్యవస్థల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

ముఖ్యంగా తరచూ నేరాలకు పాల్పడుతున్న నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, అనుమానితులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు.తరచూ నేరాలకు పాల్పడుతున్న నిందితులు తమ ప్రవర్తనను వెంటనే మార్చుకోకపోతే, ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ పిడి , రౌడీషీట్‌లు, బైండోవర్ కేసులు, కఠిన చట్టాల కింద అరెస్టులు రిమాండ్ వంటి చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కఠినంగా హెచ్చరించారు. ప్రజల ఆస్తి, ప్రాణ భద్రతలకు ముప్పుగా మారే నేరస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.అలాగే, దొంగతనాలకు పాల్పడే ముఠాలు, తిరుగుబాటు నేరస్తులు, అంతర్రాష్ట్ర నేరస్తులపై ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించి వారి నెట్‌వర్క్‌ను పూర్తిగా ఛేదించే దిశగా చర్యలు తీసుకుంటున్నామనితెలిపారు. ప్రజలు కూడా తమ ఇళ్ల వద్ద భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, పొరుగువారితో సమన్వయం ఉంచాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు కనిపిస్తే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు వెంటనే సమాచారం అందించాలని కోరారు.

# మిర్యాలగూడలో అధికార కాంగ్రెస్ కు బిగ్ షాక్

## బీ ఆర్ ఎస్ లో భారీగా చేరికలు

మిర్యాలగూడ, జనవరి 07, మన సాక్షి:



మున్సిపల్ ఎన్నికల వేళ.. అధికార కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. కాంగ్రెస్ పార్టీకి పలు వార్డుల ఇన్చార్జిలు సైతం రాజీనామాలు చేసి బీఆర్ఎస్ లో చేరుతున్నారు. వరుసగా బీఆర్ఎస్ లో చేరడంతో కాంగ్రెస్ నాయకులకు కూడా అంతు పట్టడం లేదు. బుధవారం మిర్యాలగూడ టౌన్ 27 వార్డు కాంగ్రెస్ వార్డు ఇంచార్జ్ రేబెల్లి లోహిత్ కాంగ్రెస్ కు హ్యాండ్ ఇచ్చి కారు పార్టీలో చేరారు. బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్ద పార్టీ సమక్షంలో బీ ఆర్ ఎస్ లో చేరారు. కార్యాలయంలో పన అనుచరులు 200 మందితో కలిసి బీ ఆర్ ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్బంగా మిర్యాలగూడ పట్టణ ముఖ్య నేతలు ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, ఎండి.ఇలియాస్ ఖాన్, పెద్ది శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో పార్టిలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ రోజు రోజుకి కాంగ్రెస్ పార్టీ పూర్తిగా బలహీనపడిపోతుందని, రాబోయే భవిష్యత్తు అంతా బీ ఆర్ ఎస్ దే నని స్పష్టం చేశారు. పార్టీ సంస్థాగత నిర్మాణానికి అందరూ కృషి చేయాలనీ దానికి రానున్న మున్సిపల్ ఎన్నికలు చిహ్నం కావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ తరపున పోటి చేసే అభ్యర్ధులకు ఇచ్చిన హామీలు ఏమైనాయని నిలదీయాలని సూచించారు. ఏ ఒక్క హామీ అయిన పూర్తిస్థాయిలో నెరవేర్చకుండా పూటకో మాట మారుస్తున్నారని ధ్వజమెత్తారు. అదేవిధముగా మనకు ఇప్పటి వరకు అధికార కాంగ్రెస్ పార్టీ పడిన బాకిని కరపత్రాల రూపంలో ఇంటింటికి పంచి వారు మన బాకీని వెంటనే అమలు చేసేలా డిమాండ్ చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమములో పద్మశెట్టి కోటేశ్వర రావు, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, లింగంపల్లి చీరంజీవి, ఎండి.షోయబ్, పునాటి లక్ష్మనారాయణ, కోల రామస్వామి, కంచి సత్యనారాయణ, నల్లగంతుల నాగభూషణం, యర్రమళ్ళ దినేష్, దోనేటి సైదులు, శ్రినాద్, జీవన్, వడ్డేపల్లి శ్రీనివాస్, హరి, తరుణ్, బాచి, కూరపాటి సాంబశివ రావు, సిరసనగండ్ల ఈశ్వర్ చారి, మీసాల జగదీష్ నాంపల్లి యేసు, నరేష్ పార్టీలో చేరిన వారు స్వాతి, ప్రదీప్, కృష్ణ, సతీష్, నవీన్, గణేష్, కార్ల యల్లయ్య, శ్రీను, నాగయ్య, బంగారి తదితరులు ఉన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన



గోదావరిఖని టౌన్ జనవరి 7 మన సాక్షి:

స్థానిక మార్కండేయ కాలనీలోని కృష్ణ వేణి పాఠశాలలో విద్యార్థుల కు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు అరైవ్ అలైవ్ అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ట్రాఫిక్ సి.ఐ. రాజేశ్వరరావు ఎస్.ఐ. హరి శేఖర్ లు హాజరై మాట్లాడారు. రహదారి భద్రతా నియమాలను పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం ప్రాణ రక్షణకు ఎంతో ముఖ్యమని తెలిపారు. విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, తమ కుటుంబ సభ్యులకు కూడా ఈ విషయాలను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ ట్రాన్స్కో డిస్కం ఇంటర్ సర్కిల్ టోర్నమెంట్స్ ప్రారంభం

నల్లగొండ, జనవరి 7, మన సాక్షి:






తెలంగాణ ట్రాన్స్కో, డిస్కమ్స్ ఇంటర్ సర్కిల్ వాలీబాల్, ఫుట్బాల్ క్యారమ్స్ టోర్నమెంట్స్ బుధవారం ప్రారంభమయ్యాయి ఈ క్రీడలు శుక్రవారం ( 9 వరకు) జరుగనున్నాయి. వాలీబాల్ 12 టీములు ఫుట్బాల్ 8 టీంలు క్యారమ్స్ 12 టీములు నల్లగొండ సర్కిల్ , నిజామాబాద్ సర్కిల్ వరంగల్, కరీంనగర్, మహబూబ్నగర్, ఖమ్మం హైదరాబాద్ సౌత్ సర్కిల్ , విద్యుత్ సౌదా హబ్సిగూడ సరూర్నగర్ ,రాజేంద్రనగర్ వివిధ సర్కిల్స్ నుండి రావడం జరిగింది . ఈరోజు ప్రారంభ నికి ముఖ్య అతిథిగ డి ఈ టి రాజు నాయక్ నరేందర్ రావు,ఏ డి ఇ నవీన్ అహ్మద్,ఏ డి ఇ వేణుగోపాలాచార్యులు ఏ డి ఇ స్పోర్ట్స్ జనరల్ సెక్రెటరీ తిరుగుడు శ్రీనివాస్ స్పోర్ట్స్ ఆఫీసర్ నీలం జగన్నాథ్ అంజల్ రావు,సలీం, ఫరూక్, బాలు ఎన్వి రావు పాల్గొన్నారు.

# చిన్నగూడూర్ అభివృద్ధి చేసి చూపిస్తా.

## డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రాంచంద్రు నాయక్

చిన్న గూడూరు జనవరి 07 మన సాక్షి:



డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, డాక్టర్ జె రాంచంద్రు నాయక్ నీ,హైదరాబాద్ లో చిన్నగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు చిన్నగూడూర్ గ్రామ సర్పంచి బత్తెశీ రమేష్ కలసి చిన్నగూడూర్ గ్రామ అభివృద్ధి మండల అభివృద్ధి గురించి చర్చించారు. అనంతరం స్థానిక గా ప్రభుత్వ భవనాలు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ యం ఆర్ ఓ ,ఆఫీస్, పోలీసు స్టేషన్, ఎంపీడీఓ దాశరథి గ్రంధాలయం నిర్మించాలని, అలాగే సబ్ స్టేషన్ నుండి గంగమ్మ ఆలయం వరకు సెంటర్ డివైడర్ అండ్ సెంటర్ లైటింగ్ నిర్మాణం చేపట్టాలని కోరడం జరిగింది, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ జె రాంచంద్రు నాయక్ సానుకూలంగా స్పందించి మరో నాలుగు నెలల లో ఖచ్చితంగా నెరవేస్తాని మాట ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెసు పార్టీ సీనియర్ నేత రావుల రంగారెడ్డి మండల కాంగ్రెసు పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు వడ్లకొండ అధామ్ సీనియర్ జర్నలిస్టు జంపాల చక్రధర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య వెంకన్న మెగ్యా తండా సర్పంచ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గురువు ఆశీర్వాదం గొప్పది



వెల్దండ జనవరి 07 మన సాక్షి::

రాజకీయంగా ఎదగ డానికి తన తల్లి, తండ్రి మరియు ఇతరులు కారణమైనా.. అందుకు అడుగులు వేయడానికి అవసరమైన జ్ఞానం నేర్పించింది, పాఠశాలలో గురువులని బొల్లంపల్లి గ్రామ సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్ అన్నారు. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ గా విజయం సాధించిన సందర్భంగా.. జిల్లా పరిషత్ బొల్లంపల్లి ఉన్నత పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పిన చిన్ననాటి గురువు చంద్రశేఖర్ సార్ ను హైదరాబాదులోని తన నివాసంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా గురువును సర్పంచ్ శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం.. ఆయన సర్పంచును శాలువాతో ఘనంగా సన్మానించి, గ్రామ అభివృద్ధికి, ప్రత్యేకమైన చొరవ తీసుకొని, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు , వెల్దండ వాసవి క్లబ్ అధ్యక్షులు ఆలంపల్లి కృష్ణ, ఎండి రాజ్ మహమ్మద్ లు పాల్గొన్నారు.

# వ్యాపారులు నిబంధనలు పాటించాలి..

## సర్పంచ్ రాచకొండ శంకర్ గౌడ్..

భీంగల్,జనవరి 07,మన సాక్షి:



భీంగల్ పట్టణం బడా భీంగల్ గ్రామం లో ఉన్నటువంటి, మటన్ చికెన్, కిరాణా, బేకరీ దుకాణాల వ్యాపారులతో గ్రామ సర్పంచ్ శంకర్ గౌడ్ సమావేశం నిర్వహించారు. మటన్ వ్యాపారులు ప్రజలకు నాణ్యమైన మటన్ విక్రయించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలన్నారు. నిబంధనలు పాటించని వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.కిరాణా, బేకరీ,లో ఉన్నటువంటి తినుబండరాలు పరిశుభ్రతగా ఉంచుకోవాలని,నాణ్యమైన వస్తువులను ప్రజలకు ఆరోగ్య దృష్ట్యా శుభ్రంగా ఉంచాలని సూచించారు. దుకాణాలు రాత్రి పది వరకే తెరిచివుండాలని అన్నారు.. ప్లాస్టిక్ కవర్లు వాడవద్దని చెప్పారు. ప్రతి ఒక్కరి క్షమమే ధ్యేయంగా పని చేస్తాను అని సర్పంచ్ తెలియజేసారు..ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ రజిత, సిబ్బంది,వ్యాపారులు పాల్గొన్నారు..

# ఎక్కువ ఆదాయాన్ని అందించే ఉద్యాన పంటలను సాగు చేయాలి

## జిల్లా ఉద్యాన అధికారి తీగల నాగయ్య

సూర్యాపేట రూరల్, జనవరి7, మన సాక్షి:



తక్కువ కాలంలో ఎక్కువ ఆదాయాన్ని అందించే ఉద్యాన పంటలను సాగు చేసి రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని కాసరబాద గ్రామంలో శాశ్వతం తీగ పందిరి ద్వారా కూరగాయల సాగు చేస్తున్న తన్నీరు సోమమ్మ వ్యవసాయ క్షేత్రం ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయతీలను సద్వినియోగం చేసుకొని రైతులు ఆర్థికంగా ఎదగాలన్నారు ఉద్యాన శాఖ ద్వారా కూరగాయల పందేల నిర్మాణానికి ఎకరానికి లక్ష రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. కూరగాయల సాగు చేసే రైతులు తక్కువ సమయంలో ఎక్కువ పంటలతో పాటు అధిక ఆదాయాన్ని సాధించే అవకాశం ఉందన్నారు. వరి పంటతో పాటు ఉద్యాన పంటల సాగు పైన కూడా రైతులు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమం లో సూర్యాపేట ప్రాంతీయ ఉద్యాన అదికారి కట్టా స్వాతి, విస్తరణాధికారి సుధాకర్ రెడ్డి, రైతు తన్నీరు వెంకన్న ఉన్నారు

# రావులపల్లికలాన్ వార్డు సభ్యుడు కృష్ణ మృతి

శంకర్‌పల్లి: జనవరి 07: (మన సాక్షి:):

రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల పరిధిలోని రావులపల్లికలాన్ గ్రామానికి చెందిన ఆరవ వార్డు సభ్యుడు తలారి కృష్ణ (46) అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. వార్డు సభ్యుడి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన నివాసానికి వెళ్లి ఆయన మృదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

# నాగదేవతలను దర్శించు కున్న జడ్పీటీసీ రామచంద్రారెడ్డి

రామసముద్రం జనవరి 7 మనసాక్ష



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం ఆర్ నడింపల్లె గ్రామం లో నూతనంగా ప్రతిష్ఠించిన నాగదేవతల ప్రతిష్టహించిన 41రోజులు సందర్భంగా హెూమం, పూజా కార్యక్రమంలో మండల జడ్పీటీసీ రామచంద్రారెడ్డి దంపతులు, గ్రామ ప్రజలకు నాగ దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరికి ఆలయ పూజారి నాగదేవతలు దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఆధ్యాత్మిక వేడుక ఇస్తిమా పాల్గొన్న నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్

రామసముద్రం జనవరి 7 మనసాక్ష



అన్నమయ్య జిల్లా ఆధ్యాత్మిక వేడుక అయిన ఇస్తిమా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మత పెద్దలు ఇచ్చే అమూల్యమైన వచనాలు స్వీకరించడం ప్రతి ముస్లిం కర్తవ్యమని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. అబశ్రీశ్రీమదనపల్లె నియోజకవర్గం రామసముద్రంలో బుధవారం, గురువారం ఇస్తిమా జరుగుతుంది. రామసముద్రం మత పెద్దలు, స్థానిక ముస్లింలఅబశ్రీశ్రీ ఆహ్వానం మేరకు నిసార్ అహ్మద్ ఇస్తిమా కార్యక్రమంలో పాల్గొన్నారు. అబశ్రీశ్రీఈ సందర్భంగా మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. మత పెద్దలు ఇచ్చిన అమూల్యమైన మాటలు శ్రద్ధగా విన్నారు. నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ఇస్తిమా ముఖ్య ఉద్దేశం ఆధ్యాత్మిక చింతన పెంపొందించడం, పరోపకారం, ప్రపంచ మానవాళి సుఖ,సంతోషాలతో జీవనం సాగించాలని ప్రార్థన చేయడం అని వెల్లడించారు. ఇస్తిమాకు హజరైన వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పెద్దలు ఏర్పాట్లు చేయడం జరిగిందని వివరించారు. రెండవ రోజు గురువారం ముస్లింల క్రమశిక్షణతో ఇస్తిమాకు హజరై ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబశ్రీశ్రీమస్తాన్ సాబ్, జబీవుల్లా, సర్దార్, షంషీర్, బషీర్ వైస్ సర్పంచ్ టి.మస్తాన్, రియాజ్, సిరాజ్ బాషా, సయ్యద్ బాషా, జావేద్, చాంద్ బాషా, బాబా, బాబు, యూనస్, ఎన్. నవాజ్, ఇస్మాయిల్ భాయి, సాదిఖ్ భాయి, సాదిక్, జబివుల్లా, యాసిన్, కరీమ్ పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ

**గరిడేపల్లి, జనవరి 07 మనసాక్షి:**



రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ నూతన క్యాలెండర్ను సోమవారం ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా రాయినిగూడెం సర్పంచ్ గుండు రామాంజి గౌడ్ మాట్లాడుతూ మంత్రిగారి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షమ పథకాలను గడపగడపకు తీస్తుళ్తూ కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడికాటి నరసయ్య మాజీ ఎంపీటీసీ సందీప్ మాజీ సర్పంచ్ కడప దేవధానం గుండు అశోక్ పేరా బోయిన వెంకటేశ్వర్లు లింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# అభ్యాస్‌లో మనసాక్షి క్యాలెండర్ ఆవిష్కరణ

**మిర్యాలగూడ, జనవరి 07, మనసాక్షి:**



అతి తక్కువ కాలంలో పాఠకుల ఆదరణ మనసాక్ష చూరగొన్నదని అభ్యాస్ విద్యాసంస్థల చైర్మన్ వంగాల నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం మన సాక్ష తెలుగు దినపత్రిక 2026 నూతన క్యాలెండర్ ను అభ్యాస్ టెక్నో హైస్కూల్లో ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సాక్ష తెలుగు దినపత్రిక ప్రజల గొంతుకగా ఉందన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకొచ్చి పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తుందని, సంక్షమ పథకాల వివరాలను ప్రజలకు తెలియజేస్తుందన్నారు. కార్యక్రమంలో అభ్యాస్ టెక్నో హైస్కూల్ కరస్పాండెంట్ వంగాల పుష్పలత, ప్రధాన ఉపాధ్యాయులు పాండు, మధుకర్ రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం.

**కేతేపల్లి జనవరి 07 మనసాక్షి:**



కేతేపల్లి మండల కేంద్రానికి చెందిన జటంగి గంగయ్య ఇటీవల అనారోగ్యం తో మరణించారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆయన కేతేపెల్లి శివాలయం లో 20 సంవత్సరాలు సేవలు అందించారు. జటంగి గంగయ్య కుటుంబ సభ్యులకు కేతేపెల్లి యాదవ్ యువసేన సభ్యులు బుధవారం 35000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో యాదవ్ యువసేన నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిధులు దుర్వినియోగం చేసిన బీజేపీ నాయకుడిపై చర్యలు తీసుకోవాలి..

**కరీంనగర్ జనవరి 07, మనసాక్షి:**




కరీంనగర్ రూరల్ మండలం నగునూరు గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిని తీగలగుట్టపల్లి మాజీ కార్పొరేటర్ ఆక్రమించుకుని ఇంటి నిర్మాణం చేశాడని కాంగ్రెస్ నాయకులు కొలగాని అనిల్, మాజీ అధ్యక్షులు సాయిమాల్ల రాజు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. శ్రీనివాస్ తల్లి గంగమ్మ పేరుతో నగునూరులో కొంత పట్టా భూమి ఉండగా సమీపంలోని ఒర్రె ను ఆక్రమించుకుని ఇంటిని నిర్మించినట్లు తెలిపారు. ఈ అక్రమాలపై ఇటీవలే జిల్లా కలెక్టర్, ఆర్డీవో లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా నగునూరు గ్రామ అభివృద్ధి కోసం మంజూరైన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) నిధులలో భాగంగా 50 లక్షల రూపాయల నిధులు మంజూరు కాగా వాటిని ప్రజల సౌకర్యార్థం వినియోగించాల్సి ఉండగా.. ఆ నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. నగునూరు గ్రామంలో వేయాల్సిన సీసీ రోడ్డును తీగలగుట్టపల్లిలోని తన సొంత ఫాం హౌజ్ మరియు వ్యవసాయ భూముల ప్రయో జనాల కోసం సీసీ రోడ్డు వేసుకున్నాడని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, నిధుల దుర్వినియోగానికి పాల్పడిన వారితో పాటు రోడ్డు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోకుని, ఆ నిధులను తిరిగి నగునూరు గ్రామ అభివృద్ధికీ కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు.

# రైతులు అవగాహనతో అత్యధిక దిగుబడులు సాధించాలి

**అనంతగిరి, జనవరి 7, మనసాక్షి:**



రైతులు అవగాహనతో వ్యవసాయం లో అత్యధిక దిగుబడులు సాధించాలని క్రిస్టల్ కంపెనీ జెడ్ ఎం రామకృష్ణుడు పేర్కొన్నారు. మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలో క్రిస్టల్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు వ్యవసాయ మెలకువలు పాటించి మందుల పిచికారి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్రిస్టల్ కంపెనీ లో నూతనంగా వచ్చినటువంటి కలుపు నివారణ మందు సికోస వాడినట్లయితే ముందస్తుగా కలుపు నివారించి అధిక దిగుబడులు పొందవచ్చు అన్నారు. వరి నాట్లకు ఉపయోగించడంతోపాటు నూతనంగా అవలంబిస్తున్న వెదజల్లు పద్ధతి కూడా అనుకూలంగా ఉంటుందన్నారు. జింకు లోపాలకు తల్వర్ జింక్, పురుగు నివారణకు ప్రోక్లేం ఎక్స్ ట్రా, అగ్గి తెగులు నివారణ అజోట్రిక్స్, దోమపోటు నివారణకు కొల్లార్, తదితర మందుల ఉపయోగాల గురించి రైతులకు వివరించారు. రైతులు పురుగు తెగుళ్లు ఆశించక ముందే పంటలపై మందులు పిచికారి చేసి పంట సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు పురుగుమందులు వాడక సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. మందులను మోతాదుకు మించి పిచికారి చేయరాదన్నారు. రైతులకు తగు సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమం లో క్రిస్టల్ కంపెనీ ఆర్బిహెచ్ శ్రీనివాసరావు, ఎండిఎం శివకుమార్, టి యం రాజ్ కుమార్, ట్రైని బాలాజీ, సీడీలు హరీష్, సత్యనారాయణ రెడ్డి, నాగరాజు, శివకుమార్, రైతులు వెంకన్న , శ్రీనివాసరావు, ఆంజనేయులు, నరసింహారావు, బాబురావు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి మిగులు జలాలపై రాజకీయాలు తగవు

**తెలుగుజాతి ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి**

**రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడడం సరికాదు**

**దేవాదులను మరింత ముందుకు తీసుకెళ్లండి**

**దేవాదులకు తామెప్పుడూ అభ్యంతరం చెప్పలేదు**

**జగన్ వల్లనే మరో ఆరేళ్లు వెనక్కి పోయిన పోలవరం**

**జగన్ అవినీతి కేసులపై విచారణకు 30 ఏళ్లు పట్టవచ్చు**

**ప్రాజెక్ట్ పనులు పరిశీలించాక...మీడియాతో చంద్రబాబు**



ఏలూరు: గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పోలవరానికి అభ్యంతరం చెప్పడం సరికాదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పోలవరం నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. సముద్రంలో కలిసే నీళ్లు ఎవరైనా వాడుకోవచ్చు. నీటి విషయంలో రాజకీయాలు చేయవద్దని తెలంగాణను కోరుతున్నట్లు వెల్లడించారు. రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడటం సరికాదు. అక్కడి ప్రజలు కూడా ఆలోచించాలి. తెలుగు జాతి ఒక్కటే.. ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. ఇద్దరి మధ్య విరోధాలు పెరిగి ఆనందించే పరిస్థితి రాకూడదన్నారు. భావోద్వేగాలతో ఆటలు ఆడటం మంచిది కాదు. ప్రజల కోసం రాజకీయాలు చేస్తే మంచిదే. ఆర్టీఎస్‌లో నీళ్లు రాకుంటే జూరాల నుంచి నీళ్లు తెచ్చి మహబూబ్‌నగర్‌కు ఇచ్చాం. దేవాదుల, కల్వకుర్తి నేనే ప్రారంభించా. దేవాదులను మరింత ముందుకు తీసుకెళ్లండి.. ఎవరు వద్దన్నారని సూచించారు. ఈ మధ్య కొందరి మాటలు చూస్తే.. రాజకీయాలు నాకే అర్థం కాలేదు. గోదావరి నదికి ఎగువన దేవాదుల ప్రాజెక్టు ఉంది. దేవాదుల నుంచి నీళ్లు వస్తే పోలవరానికి వస్తాయి. కిందకు వచ్చే నీళ్లకు మీరు అభ్యంతరం చెబితే ఏమైనా అర్థం ఉందా అని ప్రశ్నించారు. ఆరోజు మంజీరాకు నీళ్లు తీసుకెళ్లారు.. అప్పుడు స్వాగతించాం. గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పూర్తి చేసుకోండి. దేవాదులకు మేం ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. నీళ్లు పొదుపు చేస్తే తెలంగాణకు కూడా లబ్ది కలుగుతుందని చంద్రబాబు అన్నారు.. మిగిలిన నీరు సాగర్, శ్రీశైలంలో నిల్వ చేస్తే తెలంగాణ కూడా వాడుకోవచ్చు. కృష్ణా నదిలో నీళ్లు తక్కువ ఉన్నప్పుడు పైన ప్రాజెక్టులు కడితే నష్టం. కృష్ణా డెల్టాను కాపాడి గోదావరిని అనుసంధానం చేసుకుంటే ఇబ్బంది ఉండదు. రాయలసీమ ఎత్తిపోతలపై చేసిన వ్యాఖ్యల్లో అర్థం లేదు. అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందని భావిస్తున్నారు. సముద్రంలోకి వెళ్లే నీటిని అడ్డుకుంటే లాభాలు ఉంటాయి..నష్టాలు ఉంటాయన్నారు. గత వైకాపా ప్రభుత్వం వల్లే ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడానికి ఆరేడు ఏళ్లు ఆలస్యమైంది. ఐఐటీ హైదరాబాద్ నిపుణులు చెప్పాకే డయాఫ్రం వాల్ పాడైందని గత ప్రభుత్వంలోని వారికి తెలిసింది. భవిష్యత్తులో వచ్చే విపత్తులను దృష్టిలో ఉంచుకొని కొత్త డయాఫ్రం వాల్ కడుతున్నాం. ఫిబ్రవరి 15కల్లా డయాఫ్రం వాల్ పూర్తి చేస్తాం అన్నారు. రాయలసీమ ఎత్తిపోతలపై ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అనుమతులు లేని ప్రాజెక్టులు ప్రారంభించి రూ.2వేల కోట్లు ఖర్చు పెట్టారు. ఎన్జీటీకి రూ.100 కోట్ల జరిమానా కట్టారు. ముచ్చుమర్రి ఇప్పటికే ఉంది.. అక్కడి నుంచి నీళ్లు తెచ్చుకోవచ్చు. వైకాపా పాలనలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు జరుగుతోంది. కేవలం దర్యాప్తుల పేరుతోనే కాలయాపన చేస్తే చాలా కాలం పడుతుంది. వైకాపా కుప్పకూల్చిన వ్యవస్థలను గాడిలో పెడుతున్నాం అని సీఎం అన్నారు. వైఎస్ జగన్ పాలనలో జరిగిన వివిధ అక్రమాలపై విచారణకు సుదీర్ఘ సమయం పడుతుంది.. దీనికి సుమారు 30 సంవత్సరాలు పట్టే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. జగన్ అక్రమాలు ఒకటి, రెండు కాదు.. ఆయన పాలనలో వ్యవస్థలన్నింటినీ కుప్పకూల్చేశారని వ్యాఖ్యానించారు.. అయితే, ఈ కేసులను విచారిస్తూ కాలయాపన చేయలేం అని స్పష్టం చేశారు చంద్రబాబు.. 2019లో ప్రభుత్వం మారిన నాటి నుంచి పోలవరం ప్రాజెక్టుకు అన్ని నష్టాలే జరిగాయి.. ప్రాజెక్ట్ డయాఫ్రమ్ వాల్ కాపాడుకోవడానికి కనీస జాగ్రత్తలు తీసుకోలేకపోయారని మండిపడ్డారు సీఎం చంద్రబాబు.. ఆరు సంవత్సరాల కంటే ముందే ప్రారంభం కావాల్సిన ప్రాజెక్ట్ గత ప్రభుత్వ తప్పిదాలతో మరొక 6 ఏళ్లు ఆలస్యం అవుతుందన్న ఆయన.. బట్రెస్ డ్యామ్ పూర్తయ్యింది.. గ్యాప్ 1 జూన్ కి పూర్తి కావాలని లక్ష్యం పెట్టుకున్నాం.. గ్యాప్ 2 పనులు 2027 జూన్ నాటికి పూర్తి అవుతాయి.. 41.15 మీటర్ల వరకు ప్రాజెక్ట్ జనవరి 2027 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నాం అని వెల్లడించారు. మరోవైపు, ప్రాజెక్టులపై అన్యాయం జరుగుతుందని పర్యటనలు చేస్తే నన్ను గతంలో అరెస్ట్ చేశారని గుర్తు చేసుకున్నారు చంద్రబాబు.. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత నాకంటే గౌరవం పొందినవాళ్లు లేరన్నారు చంద్రబాబు.. ఇంకుడు గుంతలు తవ్విస్తే నన్ను ఎగతాళి చేశారు.. కానీ, గ్రౌండ్ వాటర్ రీచార్జ్ కోసం ఎన్నో ప్రయత్నాలు చేశాం.. ఇపుడు గ్రౌండ్ వాటర్ పెరగం చూస్తుంటే ఎంతో సంతృప్తిగా ఉందని అన్నారు.. భూమినే జలాశయంగా చేసుకోవాలి అని సూచించారు.. రైతుల ఆత్మహత్యల మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు ఆత్మహత్య చేసుకోవడం కరెక్ట్ కాదు. సమస్యలను తగిన విధంగా పరిష్కరించడం అవసరమని అన్నారు సీఎం చంద్రబాబు. సమావేశంలో జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. నలుగురు బీటెక్ విద్యార్థులు మృతి

**బర్త్ డే పార్టీ.. తిరిగి వెళ్తుండగా తీవ్ర విషాదం**

**ఇక్ఫాయ్ (ఐబీఎస్) కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు, ఎంజిఐటి కళాశాలకు చెందిన ఒకరు అక్కడికక్కడే మృతి**

**విద్యార్థినికి తీవ్ర గాయాలు**

**శంకర్‌పల్లి: జనవరి 08: మనసాక్షి:**



రోడ్డు ప్రమాదంలో నలుగురు విద్యార్థులు మృతి చెందిన ఘటన మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంకర్‌పల్లి మండల పరిధిలోని దొంతానపల్లిలో గల ఇక్ఫాయ్ (ఐబీఎస్) కళాశాలకు చెందిన బిబిఏ మూడో సంవత్సరం చదివే నలుగురు విద్యార్థులు స్పోర్ట్స్ కారులో గురువారం కోకాపేటలోని బర్త్ డే వేడుకలకు వచ్చారు. పార్టీ అనంతరం వారిని రోహిత్ (ఎంజిఐటి విద్యార్థి) డ్రాప్ చేయడానికి వచ్చి మీర్జాగూడ గేట్ వద్ద అర్ధరాత్రి దాటాక కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో అందులో ఉన్న నలుగురు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరు గాయపడ్డారు. మృతులు సూర్యతేజ (20), సుమిత్ (20), నిఖిల్(18), రోహిత్ (20) గుర్తించారు. విద్యార్థిని నక్షత్ర (20) తీవ్రంగా గాయపడగా ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. రోహిత్ వారిని డ్రాప్ చేయడానికి వచ్చి ఉండొచ్చని పోలీసులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# 50 కోట్ల జిఎస్టీ పన్ను ఎగవేత

హైదరాబాద్:జీఎస్టీ పన్ను ఎగవేత కేసులపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ హైదరాబాద్ జోనల్ యూనిట్ దాడులను మరింత ముమ్మరం చేసింది. డేటా అనలిటిక్స్, అంతర-ఏజెన్సీ సమన్వయంతో సేకరించిన ప్రత్యేక సమాచారంతో, భారీ స్థాయిలో జరుగుతున్న అంతర్రాష్ట్ర పన్ను మోసాల వెనుక ఉన్న కీలక వ్యక్తులపై చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో జీఎస్టీ చట్ట ఉల్లంఘనలకు పాల్పడ్డ ఇద్దరు ప్రముఖ కంపెనీల మేనేజింగ్ డైరెక్టర్లను డీజీజీఐ అధికారులు అరెస్టు చేశారు. జనవరి 6న జరిగిన ఈ అరెస్టులు పన్ను మోసాల తీవ్రతను మరింత స్పష్టంగా చూపిస్తున్నాయి. మెసర్స్ ఆరెంజ్ ప్యాసింజర్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ కుమార్‌పై తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ప్రయాణికుల నుంచి వసూలు చేసిన రూ.28.24 కోట్ల జీఎస్టీని గడువు ముగిసిన మూడు నెలలు గడిచినా ప్రభుత్వ ఖజానాకు జమ చేయకుండా అక్రమంగా దాచుకున్నట్టు దర్యాప్తులో వెల్లడైంది. అదే విధంగా, మెసర్స్ ట్రిలియన్ లీడ్ ఫ్యాక్టరీ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ చేతన్ ఎన్ రూ.22 కోట్ల మేర నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసానికి సూత్రధారిగా వ్యవహరించినట్టు డీజీజీఐ గుర్తించింది.

# గిరిజన సంక్షేమానికి కృషి

ములుగు: గిరిజనలు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, గతంలో ఎప్పుడూ లేని విధంగా రేవంత్ నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం పాటుపడుతోందని మంత్రి సీతక్క అన్నారు.

ములుగు జిల్లా ఏటూరు నాగారం ఐటీడీఏ పరిధిలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా, స్థానిక డీడీ దబ్బకట్ల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే ఆదివాసీల ఆత్మగౌరవం, అస్తిత్వానికి ప్రతీకగా మేడారం జాతర రూపుదిద్దుకుంటుందని, జాతర పవిత్రతను కాపాడాలని మంత్రి సీతక్క సూచించారు.

# కిటకిటలాడుతున్న ఇస్తిమాప్రదేశం



**రామసముద్రం జనవరి 7 ,మనసాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలోని దిగువ పేటలో ఇస్తిమా ప్రారంభమైంది వివిధ ప్రాంతాలనుండి భారీగా తరలివస్తున్న ముస్లిం సోదరులు కిటకిటలాడుతున్న ఇస్తిమా ప్రాంగణం ఏర్పాట్లను పరిశీలించిన మతపెద్దలు, కమిటీ సభ్యులు, బుధవారం మధ్యాహ్నం ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా పలువురు మతగురువులు మాట్లాడుతూ ప్రవక్త చూపిన మార్గంలో మనమందరం నడవాలని, ఆయన బోధన మనకు స్ఫూర్తి కావాలని, ప్రతిఒక్కరూ సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. ఈ ఇస్తిమాలో తిలకించిడానికి ప్రక్క జిల్లా నుండి కాక ఇతర రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ నుండి ముస్లిం సోదరులు వస్తారని వారికి అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని ఇస్తిమా కమిటీ సభ్యులు తెలిపారు. ఇస్తిమా ప్రదేశాన్ని ఏర్పాట్లను మండల ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి బుధవారం పరిశీలించారు ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ ను నియంత్రిస్తూ, రోడ్డుకు ఇరువైపులా నిలిపిన వాహనాలను తొలగించడం జరిగిందని. ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా నిఘా ఉంచామని పెద్దసంఖ్యలో స్పెషల్ పోలీస్ సిబ్బంది ఉంచామని సూచించారు

# ప్రభుత్వాసుపత్రిలో అల్పాహార పంపిణీ.

**నల్లగొండ, జనవరి 7,,మనసాక్షి:**



బిజెపి రాష్ట్ర నాయకులు 8 వ వార్డు కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్ జన్మదిన సందర్భంగా బుధవారంనల్లగొండ జిల్లా కేంద్రంలోనిప్రభుత్వాసుపత్రిలోయాదవ విద్యావంతుల వేదిక బీసీ సంక్షమ సంఘం ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ నల్లగొండ సహకారంతో ఆసుపత్రిలోని రోగులకు అల్పాహారం, బ్రెడ్లు పండ్ల పంపిణీ చేశారు.

యాదవుల విద్యావంతుల వేదిక బెల్లి నాగరాజు , బీసీ సంఘం అధ్యక్షులు దుడుకు లక్ష్మనారాయణ బీజేపీ నాయకులు సంతోషిమాతా దేవాలయం చైర్మన్ లకడపురం వెంకటేశ్వర్లు, బీసీ సంఘం జిల్లా కోశాధికారి జెరిపోతుల రమేష్ గౌడ్, బక్కతట్ల వెంకన్న యాదవ్,యాదవ విద్యావంతుల వేదిక నాయకులుకుంటిగొర్ల లింగయ్య యాదవ్, గుండెబోయిన సురేష్ యాదవ్, దుబ్బాక రామకృష్ణ యాదవ్, జానపాటి శంకర్ యాదవ్, దత్తు యాదవ్ మరియు బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## తెలంగాణ ఉద్యమకారుల మహాసభను విజయవంతం చేయండి

**చింతపల్లి.జనవరి 7 ,మనసాక్షి:**



జనవరి 10 న సూర్యాపేటలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల మహాసభను విజయవంతం చేయాలని మలిదశ ఉద్యమ నాయకులు బావండ్లపల్లి చెన్నయ్య పేర్కొన్నారు. బుధవారం చింతపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మహాసభ విజయవంత పోస్టర్ను వారు ఆవిష్కరించారు. ఈ నెల 10న సూర్యాపేటలో జరగబోయే తెలంగాణ ఉద్యమకారుల మహాసభకు ఉద్యమకారులు, మేధావులు, విద్యార్థులు,పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు, చింతపల్లి మండలం నుండి ఈ మహాసభకు పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో బీన మోని సాయికుమార్ ,నక్క నరసింహ, నల్ల రాజు, నక్క కొండలు, జనుకుంట్ల నాగరాజు, నల్ల కృష్ణ, రవి మున్న తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కృష్ణ, గోదావరి జలాలలో తెలంగాణ నీటి హక్కులు సాధిస్తాం



## రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రిఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్ నగర్ జనవరి 7 మనసాక్షి:**

కృష్ణ,గోదావరి జలాలలో తెలంగాణ రాష్ట్ర నీటి హక్కులు సుప్రీం కోర్ట్,కేంద్ర జల సంఘం,కేంద్ర ప్రభుత్వం వద్ద బలమైన వాదనలు వినిపించి సాధిస్తామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హుజూర్నగర్ పట్టణంలోని రామ స్వామి గుట్ట వద్ద అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ వద్ద బుధవారం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లడారు. అనంతరం హుజూర్నగర్ పట్టణంలో రూ. 4.5 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రూ. 7.5 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాల కొత్త భవన నిర్మాణాలను,రూ. 8 కోట్లతో నిర్మిస్తున్న ఆర్‌బి గెస్ట్ హౌస్ కమ్ షాపింగ్ కాంప్లెక్స్, రూ. 7 కోట్లతో చేపట్టిన నీటిపారుదల శాఖ కార్యాలయ పనులను పరిశీలించి అర్ధ శతాబ్దానికి పైగా సేవలు అందించేలా ప్రభుత్వ కార్యాలయాలు నాణ్యతతో నిర్మించాలని ఎలివేషన్ అద్భుతంగా తీర్చిదిద్దాలని సూచించారు.

**షాదీ ముబారక్,కళ్యాణ్ లక్ష్మ చెక్కులు అందజేత :** హుజూర్నగర్ ఎంపీడీవో కార్యాలయం వద్ద హుజూర్నగర్ నియోజకవర్గంలోని హుజూర్నగర్, మేళ్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి,పాలకీడు నేరేడుచర్ల,గరిడేపల్లి మండలాల్లో 1.71 కోట్ల రూపాయలు విలువ చేసే షాదీ ముబారక్,కళ్యాణ్ లక్ష్మ చెక్కులను లబ్ధిదారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్, ఆర్ అండ్ బి ఈ ఈ సీతారామయ్య, ఇరిగేషన్ ఈ ఈ నాగభూషణం, టి జి ఈ డబ్ల్యు ఐ డి సి డిఈ రమేష్,తహసిల్దారులు, ఎంపీడీవోలు,సర్పంచులు, పాల్గొన్నారు.

# నాగదేవతలను దర్శించు కున్న జడ్పీటీసీ రామచంద్రారెడ్డి

**రామసముద్రం జనవరి 7 ,మనసాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం ఆర్ నడింపల్లె గ్రామం లో నూతనంగా ప్రతిష్టించిన నాగదేవతల ప్రతిష్టహించిన 41రోజులు సందర్భంగా హెూమం, పూజా కార్యక్రమంలో మండల జడ్పీటీసీ రామచంద్రారెడ్డి దంపతులు, గ్రామ ప్రజలకు నాగ దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరికి ఆలయ పూజారి నాగదేవతలు దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**నలగొండ,జనవరి 7, ,మనసాక్షి:**

ఈనెల 8 న(గురువారం) రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ జిల్లా కేంద్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం మంత్రి ఉదయం 08:30 హైదరాబాద్ బంజారాహిల్స్ లోని తన నివాసం నుండి బయలుదేరి 10:30 గంటలకు నల్గొండ పట్టణంలోని ఇందిరా భవన్ (క్యాంప్ ఆఫీస్) కు చేరుకుంటారని, ఉదయం 11:00 గంటలకు ఈశ్వరమ్మ గుట్ట వద్ద 10 లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ ను ప్రారంభిస్తారని, ఉదయం 11:30 గంటలకు పానగల్ సమీపంలోని వల్లభరావు చెరువు అభివృద్ధికై 3.65 కోట్ల రూపాయలతో చేపట్టేపనులకు శంకుస్థాపన చేస్తారని,మధ్యాహ్నం 12:00 గంటలకు లేప్రసీ కాలనీ, అద్దంకి రోడ్డు వద్ద 33/11 ఖఎ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేస్తారని ,మధ్యాహ్నం 12:30 టి యు ఐ డి ఎస్సీఈ కార్యాలయం, వాటర్ సప్లై కార్యాలయాలకు ప్రారంభోత్సవం చేస్తారని తెలిపారు. అనంతరం మున్సిపాలిటీ అభివృద్ధి పనులపైసమీక్షస్తారని,మధ్యాహ్నం 01:00 మోతీ కుంట వద్ద నీటి వనరుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని,మధ్యాహ్నం 01:30 నల్గొండ మండలం, దోర్నకల్ వద్ద 33/11 సబ్‌స్టేషన్ కు ప్రారంభోత్సవం చేస్తారని తెలిపారు.భోజన విరామంతర్వాత సాయంత్రం 03:00 గంటలకు జిల్లా కలెక్టరేట్‌లో అభివృద్ధి మరియు సంక్షమ పథకాలపై అధికారిక సమీక్ష సమావేశం నిర్వహించనున్నారని, సాయంత్రం 05:00 కలెక్టరేట్ వెనుక భాగంలో 33/11 సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపనచేస్తారని, సాయంత్రం ఐదున్నరకు డీఈవో కార్యాలయం బస్టాండ్ నుండి పెద్దబండ వరకు సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభిస్తారని,రాత్రి 06:30 గంటలకు మంత్రి నల్గొండ నుండి తిరుగు ప్రయాణమై హైద్రాబాద్ వెళతారని తెలిపారు.

# క్రీడలు శారీరిక, మానసిక దారుడ్యాన్ని పెంచుతాయి.

**కేతేపల్లి జనవరి 07మనసాక్షి:**



క్రీడలు శారీరక మానసిక దారుఢ్యాన్ని పెంచుతాయని నకిరేకల్ మార్కెట్ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి అన్నారు.కేతేపల్లి మండల కేంద్రంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలొ గెలుపొందిన విజేతలకు బుధవారం ఆయన బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయి టోర్నమెంట్లో రాష్ట్ర స్థాయి ప్లేయర్లు పాల్గొనటం సంతోషదాయకంగా ఉందని అన్నారు. మొదటి ప్రైజ్ మణి అలగడప టీమ్ కు మాజీ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి 25000 రూపాయలు, రెండో ప్రైజ్ మణి నూతనకాల్ (బి ఎస్ వై) టీమ్ కు బీరం రాఘవ రెడ్డి 20000 రూపాయలు, 3 ప్రైజ్ మణి అమనగల్ టీమ్ కు మాజీ ఎంపీటీసీ వెంకన్న యాదవ్ 15000 రూపాయలు, 4 ప్రైజ్ మణి నడిగూడెం టీమ్ 10000 రూపాయలు జటంగి శంబయ్య, 5 ప్రైజ్ మణి కేతేపల్లి టీమ్ 7000 రూపాయలు నల్లపు నాగేశ్వర్ రావు, 6 ప్రైజ్ మణి టీమ్ కేతేపల్లి (బి) 5000 రూపాయలు కుంచం అనిల్ లు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అన్న దాన ధాత టంగుటూరి వెంకన్న, పిటి ధాత మహేష్, టీషర్ట్ ధాత జటంగి నాగయ్య, లైటింగ్ ధాత అల్దాసు సతీష్, టెంట్ ధాత మారగోని మహేష్, శిల్డ్ ధాత కుక్కముడి శ్రీను, సాయి కుమార్, ఆర్గనైజింగ్ పరమేష్, రాజేష్, మణి, పిటి పరమేష్, ఈ టోర్నమెంట్ కు సహకరించిన పలువురు దాతలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఆరోగ్య శిబిరం

**మేడ్చల్ మల్కాజిగిరి జనవరి 7 ,మనసాక్షి:**



వినాయక నగర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంతోష్ మాత చౌరస్తాలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించబడినది. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఇందులో కంటి, పల్ల, కిడ్నీ, హార్ట్ గుండె పరీక్షలు మొత్తం బాడీ చెకప్ చేశారు. సుమారు 250 మందికి ఉచితముగా కంటి అద్దాలు ఇవ్వడం జరిగినది. ఈనెల 10న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదినం సందర్భంగా ముందస్తుగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా సోదరీమణులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ధైర్య పురి తండాలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ కార్యక్రమం

**చింతపల్లి. జనవరి 7 ,మనసాక్షి:**




చింతపల్లి మండల పరిధిలోని ధైర్యపురి తండాలో బుధవారం రెండవ రోజు ఎన్ఎస్ఎస్ సేవ కార్యక్రమం విద్యార్థులు ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని విద్యార్థులు పలు వీధుల గుండా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. గ్రామపంచాయతీ భవనం, ప్రాథమిక పాఠశాల, బస్టాండ్ ఆవరణలో శుభ్రపరచి రోడ్డు వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు.. అదేవిధంగా డ్రైనేజీలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వాటర్ బాటిల్లు కవర్లను సేకరించి డ్రైనేజీలు శుభ్రపరచారు. ఈ కార్యక్రమంలో స్థానిక వాంకుడోత్ అనితాదాస్, ఆలుకా జైహింద్ రెడ్డి రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ చైర్మన్ ధనరాజ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే వాసు రామ్ అధ్యాపక బృందం కిరణ్ కుమార్, రామస్వామి, అంజయ్య, లావణ్య ఉమా శేఖర్ రెడ్డి,, రమేష్, రేవతి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ విద్యార్థులు తదితరు లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అయ్యప్ప దీక్ష స్వామి సూరి స్వామి కి సన్మానం



**సూర్యాపేట జనవరి 7 ,మనసాక్షి:**

అయ్యప్ప స్వామి దీక్ష స్వీకరించి నేటితో 108 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ధరావత్ సూరి నాయక్ స్వామిని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సూర్యపేట జిల్లా అధ్యక్షులు రంగు ముత్యంరాజు గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని శబరినగర్ అయ్యప్ప స్వామి దేవాలయం లో సూరి స్వామి ని ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ మేల్ శాంతి రెంటాలా సతీష్ స్వామి, కోటి, సుభాష్ చంద్ర బోస్ స్వామి, లక్ష్మయ్య, సురేష్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.